నవతెలంగాణ
మెదక్
మంగళవారం | 24 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

అత్యుత్తమ ప్రపంచ పరిశోధకుడిగా గీతం ఉపాధ్యాయుడు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీని ప్రపంచంలోని అత్యుత్తమ పత్రాలను ప్రచురించిన రెండు శాతం పరిశోధకులలో ఒకరిగా స్టాన్ ఫోర్డ్- ఎల్సీవర్ (2024) గుర్తించి, దాని రికార్డుల్లో స్థానం కల్పించింది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ఫార్మసీ, ఆరోగ్య పరిరక్షణ రంగంలో డాక్టర్ బప్పాదిత్య చూపిన గణనీ యమైన ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి (ఇన్చార్జి వీసీ) ప్రొఫెసర్ వై గౌతమరావు, గీతం-హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ తదితరులు డాక్టర్ బప్పాదిత్యను అభినందించినట్టు తెలిపారు. తమ తోటి అధ్యాపకులకు స్ఫూర్తినిచ్చేలా సాగిన ఆయన ప్రస్తానం, అంకితభావం, అద్భుత పనితీరును ప్రశంసించారన్నారు. ఈ విజయం డాక్టర్ బప్పాదిత్య కెరీర్‌లో ఒక మైలురాయిగా మాత్రమే కాకుండా ఆరోగ్య సంరక్షణను అభివృ ద్ధి చేయడంలో ఆయన పరిశోధన ప్రపంచ ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని డాక్టర్ శివకుమార్ అభిప్రాయపడ్డారు.

సినీహీరో సుమన్ చేతుల మీదుగా ఉత్తమ రెఫరీ అవార్డు



నవతెలంగాణ-జిన్నారం

మండల శివారు రొయ్యపల్లి గ్రామానికి చెందిన కుంగ్ ఫు మాస్టర్ బెస్త నరేష్ ఉత్తమ రిఫరీ అవార్డును ప్రముఖ సినీ హీరో సుమన్ చేతులమీదుగా అందుకున్నారు. హైదరాబాదులోని యూసుఫ్‌గూడలో గల కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో తైక్వాండో నేషనల్ ప్లేయర్ సింధు తపస్వి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ లెవెల్ కరాటే కుంగ్ ఫు అండ్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2024 లో భాగంగా ఈ అవార్డు ఆయన్ను వరించింది. నరేష్ మాస్టర్ వద్ద ట్రైనింగ్ పొందిన విద్యార్థులు పలువురు ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్ మెడల్ అవార్డులు దక్కించుకున్నారు. సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉందని కుంగ్ ఫు మాస్టర్ నరేష్ ఆనందం వ్యక్తం చేశారు.

విద్యార్థి దశనుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి

క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

ఘనంగా ప్రారంభమైన ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థి దశనుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని.. క్రీడల అభివృద్ధికి తాము సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన 68వ స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ జిల్లాస్థాయి క్రీడోత్సవాలను సోమవారం లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. క్రీడల ద్వారా శారీరకదారుఢ్యం,



మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడతా యన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాధికారి పిపి రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భద్రతలో పోలీసులు చేతులెత్తేశారు : ఎమ్మెల్యే

ఈ క్రీడోత్సవాళ్లకు భద్రత కల్పించాలని పోలీసులను కోరితే నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్థానిక పోలీసులపై ఫైర్ అయ్యారు. వారం రోజుల క్రితమే సంబంధిత శాఖ అధికారులు భద్రత కల్పించాలని పోలీసులకు రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నారని.. సోమవారం ఉదయం సైతం సంప్రదించినప్పటికీ పోలీసులు స్పందించకపోవడం దుర్మా ర్గమన్నారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని 26 మండలాల నుండి 500 మంది బాలికలు, 500 మంది బాలురు క్రీడో త్సవాలకు హాజరవుతున్న సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై లేదా అని ప్రశ్నించారు. వారం రోజులపాటు జరగనున్న క్రీడోత్సవాల్లో ఎటువంటి సంఘటన జరిగిన స్థానిక డిఎస్పి, సీఐలదే బాధ్యత అన్నారు. ఈ అంశంపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.



మానిక్సియా పరిశ్రమలో చెట్లు నరికివేత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పరిశ్రమల్లో విధిగా చెట్లను నాటాలని.. పర్యావ రణానికి పాటు పడాలని అన్ని శాఖల అధికారులు పిలుపు నిస్తుంటే మరోవైపు పెద్ద పెద్ద వృక్షాలను నరికి వేస్తున్నారు. బొల్లారం పారిశ్రామిక వాడలోని సర్వే నెంబర్ 172,ప్లాట్ నెంబర్ 125 చాముండ మార్కెటింగ్ (మానిక్సియా పరిశ్రమ) లో పెద్దవృక్షాలను పరిశ్రమ యాజమాన్యం సోమవారం నరికి వేసింది. చెట్లను నరికివేసిన పరిశ్రమపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఖేడ్‌లో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలని జిల్లా అదన కలెక్టర్ చంద్రశేఖర్‌కి సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. ఆనంద్ మాట్లాడుతూ.. నారాయణఖేల్ నియోజకవర్గంలో సుమారు 3 లక్షల మంది ఉన్నారన్నారు. ఇంత జనాభా ఉన్నా స్థానికంగా ఆర్టీవో కార్యాలయం లేకపోవడంతో జహీరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. స్థానికంగా ఆర్టిఓ కార్యాలయం ఏర్పడితే వెనుకబడిన ప్రాంతంలో కొంతమందికి ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి, అశోక్, పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

9.8 కిలోల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి.. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మహిళల నుంచి ఎండు గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద 9.8 కిలోల ఎండు గంజాయి పట్టుబడిందని.. ఆ ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ దశరథ్ తెలిపారు.



నాట్య ప్రదర్శనలో సిరిమువ్వ అకాడమీ ప్రతిభ

నవతెలంగాణ-జోగిపేట

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరా బాద్‌లోని రవీంద్రభారతిలో భారత్ ఆర్ట్స్ ఆకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గురు వందనం' కార్యక్రమంలో సిరిమువ్వ ఆర్ట్స్ ఆకాడమీ నాట్య కళాకారులు చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లికి చెందిన సిరిమువ్వ ఆర్ట్స్ ఆకాడమీకి చెందిన నాట్య కళాకారుల బృందం చక్కటి ప్రదర్శనను ఇవ్వడంతో ఆకాడమీ గురువు సుధీర్ బాబుతో పాటు విద్యార్థినీలను అక్కడికి వచ్చిన ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. జోగిపేటకు చెందిన బొగుడమీది ఐషిక అనే నాట్య విద్యార్థిని చేసిన నాట్య నృత్య ప్రదర్శన అందర్ని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో చక్కటి ప్రతిభను కనబరిచిన వారికి మాజీ ఎంపీ సముద్రాల వేణుగోపాలచారీ, సీని ఆర్టిస్టు విక్రమ్ ఆదిత్య రెడ్డి, నాట్య గురువులు రమాదేవి, సుధీర్‌బాబుల చేతులమీదుగా సర్టిఫికేట్, మెమెంటోను అందజేసి అభినందించారు.

అబ్కారీ స్టేషన్‌లో రేపు వాహనాల వేలం

నవతెలంగాణ-పటాన్‌చెరు

మెదక్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో రేపు(బుధవారం) అబ్కారీ స్టేషన్‌లో వాహనాల బహిరంగ వేలం వేస్తున్నట్టు పటాన్ చెరు ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. పటాన్చెరు ఎక్సైజ్ స్టేషన్‌లో గంజాయి కేసుల్లో పట్టుబడిన(6) ద్విచక్ర వాహనాలను జిల్లా మద్య నిషేధ మరియు అబ్కారీ అధికారి సమక్షంలో పటాన్‌చెరు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో రేపు ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు నిర్ణయించిన దరావతు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.



పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రంలోని మేడికుంద శివారులో గల ఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన పీఆర్‌టీయూ ఉపాధ్యాయుల సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులుగా దిగం బరా వ్, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీశైలం, మహి ళా ఉపాధ్యక్షురాలుగా సునీత, కార్య దర్శిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు మానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మదన్ గోపాల్, ఎన్నికల పరిశీలకులు. నారోత్తం, రాములు సిద్దేశ్వర, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కిశోర బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

కిశోర బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఓ జయరాం నాయక్ అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పాశం మైలారం గ్రామంలో సెక్టర్ లెవెల్ ప్రోగ్రాం(2) లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జయరాం నాయక్ మాట్లాడుతూ బాలికల్లో రక్తహీనత రాకుండా మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. తల్లులు, గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం, చిరుధాన్యాల గురించి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, ఏక్ పేడు మాక నామ్ లో భాగంగా మొక్కను నాటారు.కార్యక్రమంలో ఉప సీడీపీఓ మధులిక. సూపర్వైజర్లు సల్మా సుల్తా నా, పీహెచ్ఓ సుశీల,అంగన్వాడి టీచర్లు రూప, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్

దేశవ్యాప్త బ్లాక్ డే సందర్భంగా కలెక్టరేట్ ఎదుట నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని.. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్ డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని.. నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం సంగారెడ్డిలోని కేవలం కిషన్ భవన్ నుంచి ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి కార్మిక వర్గానికి నష్టం చేసిందన్నారు. 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, సౌకర్యాలను లేకుండా చేసిన మోడీ



ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. రాష్ట్రంలోని బొగ్గు బావులను సింగరేణికి ఇవ్వకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పేందుకు వేలం వేస్తున్నారని.. వేలాన్ని రద్దుచేసి సింగరేణికి అప్పజెప్పాలని, ప్రభుత్వ రంగ సంస్థలను తన అన్యులకు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, నాయకులు బాగా రెడ్డి, యాదగిరి, శ్రీధర్, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, దేవరాజ్, దయానంద్, శ్రీశైలం, వీరయ్య, కార్మికులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలివెళ్లిన కేవీపీఎస్ నాయకులు, విద్యార్థులు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్షేమ, గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్ ముందు సోమవారం జరిగిన ధర్నాకు సంగారెడ్డి నుండి కేవీపీఎస్ నాయకులు, విద్యార్థులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేలా మాణిక్ మాట్లాడుతూ.. కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్లలో, గురుకుల పాఠశాలలో సర్వే చేయగా.. ఏ హాస్టల్‌లోనూ, గురుకుల పాఠశాలలోనూ మెనూ అమలు కావటం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. అదే విధంగా మెస్ కాస్మోటిక్ చార్జెస్ గత 6నెలల నుండి బకాయి ఉంటున్నాయన్నారు. ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలన్నారు. పెరగుతున్న ధరలకనుగుణంగా పాకెట్ మనీ రూ.2000కు పెంచాలని.. హాస్టల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రోజువారి సిబ్బందికి వేతన బకాయిలు ఉన్నాయని వెంటనే



చెల్లించాలన్నారు. అద్దె భవనాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించాలన్నారు. మరమ్మతులకు ప్రత్యేక నిధిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి చేపట్టిన ధర్నాలో పెద్ద ఎత్తున విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారన్నారు. తర లివెళ్లిన వారిలో జిల్లా కార్యదర్శి పి. అశోక్, జిల్లా ఉపా ధ్యక్షులు శివకుమార్, నాయకులు శ్రీనివాస్, అర్జున్ ఉన్నారు.

సింగూరు ప్రాజెక్టు వద్ద వసతుల కల్పన

- అన్ని సౌకర్యాలతో పార్కు సుందరీకరణ
- పర్యాటకులకు ఎలాంటి సమస్యలేకుండా చర్యలు



నవతెలంగాణ స్పందన

నవతెలంగాణ-పుల్కల్

మండలంలోని సింగూరు ప్రాజెక్ట్ వద్ద పర్యాటకులకు ఎలాంటి సమస్యలేకుండా అధికారులు చర్యలు చేపట్టారు. 'పేరుకే పెద్ద ప్రాజెక్ట్' అనే శీర్షికన ఇటీవలే నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పం దించి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ప్రాజెక్ట్ వద్ద గల పార్కును అన్ని సౌకర్యాలతో సుందరంగా తీర్చిదిద్దారు. మహిళలకు మరుగుదొడ్ల వసతి కల్పించడంతోపాటు.. చిన్న పిల్లలు ఆడుకునేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షల వెచ్చించి పార్కును అందుబాటులో తేవడంతో పర్యాట కులతో పాటు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సింగూరు గ్రామానికి చెందిన మధుసూదన్ ప్రత్యేక శ్రద్ధ వహించి పార్కును మళ్లీ అందుబాటులోకి తీసుకువచ్చారు. కాగా పార్కును ప్రతీరోజు శుభ్రపర్చడానికి నిత్యం 5 మంది పనిచేస్తు న్నారని.. వారికి వేతనాలు కోసం పార్కు మెయిం టెన్స్ కోసం పర్యాటకుల వద్ద ఒక్కొక్కరికి రూ.10 నుండి 20 వరకు రుసుం వసూలు చేస్తున్నామన్నారు. దీనిపై కూడా కొందరు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సింగూరు ప్రాజెక్ట్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని.. మంత్రి దామోదర్ రాజ నర్సింహ హామీ ఇచ్చారని సంబంధిత అధికారులు తెలిపారు.

శనిగరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన మంత్రి



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శనిగరం గ్రామంలో నిండుకుండలా తలపిస్తున్న ప్రాజెక్ట్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సందర్శించారు. అనంతరం చెరువులో గంగమ్మకి పసుపు, కుంకుమ పూలు వేసి టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే వరదనీరు హాస్టల్‌కి వస్తుందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. హాస్టల్‌ను తనిఖీ చేసి ఆహారం, సంబంధిత అవసరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో బోర్, టాయిలెట్స్ కావాలని విద్యార్థులు అడుగగా సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామి ఇచ్చారు. అలాగే తంగళ్ళపల్లి గ్రామంలో రోడ్డు వెడల్పులో భాగంగా పోల్స్ షిఫ్టింగ్ చెసేందుకు రూ.5 లక్షలు మంజూరి చేసినప్పటికి పనులు నత్తనడకన జరుగుతున్నాయని వివరణ తెలపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కోహెడ మండల కేంద్రంలోని తహాసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల వినతిపత్రాలను స్వీకరించారు. త్వరలో ఇళ్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందించేందుకు తగిన చొరవ తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో తహాసీల్దార్ సురేఖ, పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, సీనియర్ నాయకులు బస్వరాజ్ శంకర్, శెట్టి సుధాకర్, బందెల బాలకిషన్, నాయకులు వేల్పుల వెంకటస్వామి, చింతకింది శంకరయ్య, పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల మానవహారం



నవ తెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో పాఠశాలకు ఉపాధ్యాయులు నియమించాలని సోమవారం విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 250 మంది విద్యార్థులకు ముగ్గురే ఉపాధ్యాయులు ఉండటంతో విద్యను కోల్పోతున్నామని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. గతంలో 8 మంది టీచర్లు ఉండేవారని ఇప్పుడు పాఠశాలలో ముగ్గురే ఉపాధ్యాయులు ఉండడంతో 250 మంది పిల్లలకు విద్యను అందించలేక ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయ మన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాలకు ఉపాధ్యాయుల నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనియెడల రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు నవీన్, శ్రీధర్, ప్రభాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన గౌడ సంఘం నాయకులు



నవతెలంగాణ-హత్నూర

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను గాంధీభవన్లో ఉమ్మడి మెదక్ జిల్లా గౌడ సంఘం జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజా గౌడ్, మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ పోచ గౌడ్‌లు మాట్లాడుతూ.. బిసి నుంచి అందులోనూ గౌడ బిడ్డను టీపీసీసీ అధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో ఏ పార్టీ అయినా బీసీలకు పెద్దపీట వేయాలని.. బీసీలనుగుర్తించిన పార్టీలకు తమ మద్దతు ఉంటుందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు పొందడంతో పాటుఆయన ఆధ్వర్యంలో గౌడ కుల వృత్తి ప్రోత్సాహంతో పాటు వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, గౌడ సంఘం మండల యూత్ లీడర్ కొర్పోల్ రమేష్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేష్ రావులకోరి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా సహకారంతోనే కూల్చివేతలు

ముందస్తు సమాచారం ఇచ్చిన తర్వాతే చర్యలు

అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ

నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రభుత్వ భూముల్లోని అక్రమ నిర్మాణాలను హైడ్రా సహకారంతో కూల్చివేస్తున్నామని అమీన్‌పూర్ తహసీల్దార్ రాధా తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ముందస్తు సమాచారం ఇచ్చిన తర్వాతే ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై చర్యలకు దిగామన్నారు. ఆదివారం కూల్చేసిన భవనాలపై 2022 నుంచే రెవెన్యూ శాఖ పోరాటం చేస్తుందని, పలుమార్లు కూల్చివేసినా ఆ యాజమాన్యాలు పట్టించుకోకుండా నిర్మాణాలు చేశారని చెప్పుకొచ్చారు. ఒక్కరోజులో నోటీసులిచ్చి మరుసటి రోజు కూల్చివేస్తున్నారంటూ తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. కిష్టారెడ్డిపేటలోని 164 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో మూడు భారీ భవనాలు, పటేల్ గూడ సర్వే నంబర్ 12, ఇల్లీగల్ లే అవుట్‌లో నిర్మించిన 26 ఇళ్లను కూల్చివేశామన్నారు. మరో ఐదు ఇళ్లల్లో నివాసం ఉంటున్నారని, వాటిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. వీటిపై మూడేళ్లుగా రెవెన్యూ శాఖ పలుమార్లు నోటీసులు ఇచ్చి చర్యలు సైతం తీసుకుందన్నారు. ప్రభుత్వం, హైడ్రా పూర్తి సహకారంతో పూర్తిగా నేలమట్టం చేశామని, ప్రభుత్వ అధికారులు చాలా విశ్వసనీయతతో పనిచేస్తామన్నారు. ప్రజలు సహకరిస్తే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత మాది అని తహశీల్దార్ రాధా చెప్పారు. మున్ముందు మరిన్ని కూల్చివేతలు ఉండనున్నట్లు తెలిపారు.



విద్యార్థులు ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలి

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో.. రోగులకు అందిస్తున్న సేవల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు షహీన విద్యాసంస్థల ఎండి అబ్దుల్ ఫరాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులు సోమవారం స్థానిక కమ్యూనిటీ వైద్యశాలను సందర్శించినట్టు కాగా వారికి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బృందం.. రోగులకు అందించే వైద్యం గురించి తెలియజేశారు. అనంతరం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని.. వ్యక్తిగత పరిశుభ్రతతో పాట ు, పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని వైద్యులు సూచిం చారు. అనంతరం రోగులకు ఫరాన్ పండ్లు పంపిణీ చేశారు.ఈ వైద్యశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ పాఠశాల నుంచి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో షాహిన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎగ్బాల్ ఫూజి, ప్రధానోపా ధ్యాయులు మహమ్మద్ ఫహీమ్, సిబ్బంది మహబూబ్, వైద్య శాల సిబ్బందిమహమ్మద్‌గౌస్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.



'సింగూరు' నుంచి దిగువకు నీటి విడుదల



నవతెలంగాణ-పుల్కల్

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతిపెద్ద ప్రాజెక్టు అయిన సింగూరు నుంచి మరోమారు నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టు నిండుకుండలా మారింది. దాంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ దామోదర్ రాజ నర్సింహ చేతుల మీదుగా 20 రోజుల క్రితం రెండు గేట్లను పైకి ఎత్తి నీటిని దిగువకు వదిలారు. అయితే కొన్ని రోజుల తర్వాత ప్రాజెక్టు ఎగువ భాగం నుంచి నీటి ప్రవాహం తగ్గడంతో ఆ గేట్లను మూసివేశారు. సోమవారం రోజున మరోసారి ఎగువ ప్రాంతం నుండి భారీగా వరదనీరు రావడంతో.. 11వ నెంబర్ గేటును 1.50 మీటరు పైకి ఎత్తి 10965 క్యూసెక్కుల నీటిని దిగువకు వదలినట్టు అధికారులు తెలిపారు. కాబట్టి దిగువనున్న మంజీరా పరిహాక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్స్యకారులు, గొర్రె కాపరులు, ప్రజలు మంజీరా నది వైపు వెళ్లొద్దన్నారు. ప్రాజెక్టు ఎగువ భాగం నుంచి వరద నీరు తగ్గేవరకు నీటి విడుదల ఉంటుందన్నారు. కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 29.728 క్యూసెక్కుల నీరు నిల్వ ఉందన్నారు.

అభివృద్ధిపై అసత్య ప్రచారాలు హేయనీయం

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను.. తాము మంజూరు చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో నియోజకవర్గంలోని ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, పీఏసీఎస్ చైర్మెన్ మచ్చేందర్‌తో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌ల ఆధ్వర్యంలో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. 2022లో ఆర్‌అండ్ బికి సంబ ంధించి 12 రోడ్లకు గాను రూ.28 కోట్ల 15 లక్షలు, పంచా యతీ రాజ్ శాఖకు సంబంధించిన 26 బిటి రోడ్డు పనులకు గాను రూ.52 కోట్లను ఎమ్మెల్యే మంజూరు చేయించా రన్నారు. తమ ప్రభుత్వ హయంలో మంజూరైన నిధులతో అక్కడక్కడ రోడ్లను మరమ్మతులు చేయించి తాము నిధులను తీసుకువచ్చి చేయిస్తున్నామనిచెప్పడం సిగ్గుచే టన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం మాను కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ నర్సింహ గౌడ్, జహీరాబాద్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరూ రాథోడ్, జహీరాబాద్ మండల పార్టీ బీసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.



2
నవతెలంగాణ
సంగారెడ్డి
మంగళవారం | 24 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

డాడీస్ రోడ్ సేఫ్టీ క్యు ఆర్ డెకల్ ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాడీస్ రోడ్ సేఫ్టీ క్యు ఆర్ డెకల్‌ను టీజీఐసీ చైర్మెన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ కార్యాలయంలో సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్ సేఫ్టీలకు, జాగ్రత్తలకు సూచనలు కోసం మంచి ఫీచర్స్‌తో ఆక్సిడెంట్ నివారణకు యాక్సిడెంట్ అలర్ట్, బ్లడ్ బ్యాంక్, పార్కింగ్ ఇష్యూస్ స్టోర్ డాక్యుమెంట్లు, లాక్ అలెర్ట్ ఇవన్నీ ఉండడం చాలా సంతోషమన్నారు. ఈ విధంగా ప్రజలు తొందరగా రోడ్డు జాగ్రత్తలు తెలుసుకోవడంలో సులువుంటుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, బలేరావు నవీన్ వర్మ, సాయి ప్రణీత్, మనివర్ధన్,జీవన్ వర్మసాయి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

అల్మయిపేటలో బెల్ట్ షాపులు తొలగించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



అందోల్ మండల పరిధిలోని అల్మయిపేట గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్‌షాపుల్లో కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నారని.. వెంటనే బెల్టు షాపులను తొలగించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కల్తీ మద్యానికి బానిసై చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, గొడవలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయము పై గ్రామపంచాయతీ కార్యదర్శికి రాతపూర్వకంగా లెటర్ రాసి ఇచ్చినా.. స్థానిక ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పీ. మొగులయ్య, దుర్గాప్రసాద్, చందం పేట మల్లేశం, శామగౌడ్, వెంకట్ గౌడ్, మల్లేశం, అనిల్, సూర్య కిరణ్, ముకేష్, రెడ్డి వీరేశం, ఎరారం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మెటల్‌కుంటలో నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మెటల్‌కుంట గ్రామంలో నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నిమ్జ్ భూ బాధితులు, రైతులకు అవగాహన కల్పించారు. నిమ్జ్ వల్లఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది.. ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. కాగా నిమ్జ్‌లో భూములు పోయిన వారికి ఎకరానికి రూ.15 లక్షల నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిమ్జ్ అధికారులు సిద్ధారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి రెడ్డి, రైతులు తదితరులున్నారు.



ప్రజావాణికి స్పందన కరువు

నవతెలంగాణ-వట్‌పల్లి

సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి స్పందన కరువవుతున్నది. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజలు ఆసక్తి చూపలేదు. కాగా అవగాహన లేకపోవడంతో దరఖాస్తులు చేసుకునేందుకు రాలేకపోతున్నారని కొందరు చెబుతున్నారు. గ్రామాలన్నింటిలో డప్పు చాటింపు చేయించి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికే ఇంతకు ముందు ప్రజావాణిలో ఇచ్చిన మూడు దరఖాస్తులకు పరిష్కారం లభించలేదని.. మరి కొందరు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షంబిరెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో, మిషన్ భగీరథ ఏఈ వెంకటేశం, విద్యుత్ అధికారులు, ఐకెపి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని తహసీల్దార్ భూపాల్ తెలిపారు. ప్రజావాణిపై ప్రజలకు అవగాహన లేకనే దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని కొందరు చెబుతున్నారు. కాగా ఈ ప్రజావాణి కార్యక్రమానికి వ్యవసాయ శాఖ, విద్యుత్, ఈజీఎస్, ఎంఈఓ , ఆయా సంబంధిత అధికారులు గైరాజరయ్యారు.



చౌటకూర్ ప్రజావాణిలో పాల్గొన్న ఎంపీడీవో

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రమైన చౌటకూర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఇన్చార్జి తహసీల్దార్ వంశీకృష్ణ, ఉమ్మడి పుల్కల్ మండల్ ఎంపీడీవో ఆనంద్ మేరీ, ఆర్అండ్‌బి ఏపీఆర్ఓ శశికుమార్ పాల్గొన్నారు. కాగా ఈ ప్రజావాణిలో ఒక్కటే వినతి వచ్చిందని.. ఆ సమస్యను పరిష్కరించి పంపించామని తహసీల్దార్ తెలిపారు. అదేవిధంగా శివంపేట గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ భూమి రీజనల్‌రింగ్ రోడ్‌లో పోతున్నదని తెలిపారు. అనంతరం ఎంపీడీవో ఆనంద్ మేరీ మాట్లాడుతూ.. గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మురికి కాలువలు బాగు చేయడం, మొక్కలు నాటడం, పరిసరాలు శుభ్రపరుచుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కార్యదర్శి సందీప్ గౌడ్‌కు సూచించారు.

నేడు జోగిపేటలో శౌర్య యాత్ర కళాకారుల ప్రదర్శన

నవతెలంగాణ-జోగిపేట

నేడు జోగిపేట పట్టణానికి రాష్ట్ర శౌర్య యాత్ర వస్తున్న సందర్భంగా కళాకారుల ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏ. నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 1 నుంచి 29 వరకు యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. జోగిపేట పట్టణంలోని స్థానిక క్లాక్ టవర్ వద్ద మధ్యాహ్నం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు తెలంగాణ సాయుధ పోరాట వీధి నాటిక రాష్ట్ర కళాకారుల బృందం కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



స్వచ్ఛత హి సేవలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్-జోగిపేట పురపాలక సంఘంలో 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో భాగంగా కమిషనర్ తిరుపతి ఆదేశాలతో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏ. వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రశాంత్ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై అవగాహన కల్పించి మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అక్టోబర్-2 గాంధీ జయంతి వరకు ప్రతిరోజు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, ఆర్.ఐ.నారాయణ వార్డ్ ఆఫీసర్ ఇష్తాకర్ అలీ కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌గౌడ్, ప్రిన్సిపాల్ యాదు తదితరులు పాల్గొన్నారు.



మాదారం రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-జిన్నారం

వర్షాల కారణంగా దెబ్బతిన్న మాదారం రోడ్డుకు సోమవారం మరమ్మతు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ పంచాయతీ కార్య దర్శి నవీన్ కుమార్, నాయకులు గణేష్, రామకృష్ణ నరసింహా గౌడ్ అరవింద్ గౌడ్, వీరేష్ పాండు స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి













> కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని, కార్మికులకు అన్యాయం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా సోమవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.





నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని లోటస్ చాక్లెట్ కంపెనీ, సుగుణ పరిశ్రమల, ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్‌లను తెచ్చి.. వారి హక్కులను కాలరాస్తున్నదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలను ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకొని పాత చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సీఐటీయూ ఆధ్వర్యంలో ఇతర సంఘాలను కూడగట్టుకొని పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు శేఖర్, వీరేశం, బాలరాజు, శ్రీనివాస్, యాదగిరి, నర్సింలు, షబ్బీర్, రాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్‌లోని రాక్‌వూల్‌లో జరిగిన నిరసనలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం పాల్గొని మాట్లాడుతూ..అనేక ఏండ్లపాటు పోరాడి సాధించుకున్న చట్టాల ను.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. ఈ కోడ్‌లు కేవలం పెట్టుబడుదారులకు మాత్రమే ఉపయోగపడతాయని.. వీటితో కార్మిక హక్కులు పూర్తిగా హరించబడతాయన్నారు. వాటిని తక్షణమే రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సీఐటీయూ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, వివిధ పరిశ్రమల ప్రధాన కార్యద ర్శిలు నాయకులు రాజిరెడ్డి, నారాయణ, వంశి, మహేశ్వర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట ప్రాంతంలోని ఎంఆర్ఎఫ్, బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమల వద్ద మరియు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బెనులతో ప్లకార్డ్స్ పట్టుకొని నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదన్నారు. 29 కార్మిక చట్టాలను మొత్తం మార్చి 4 లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమ న్నారు. ఈ కోడ్‌ల వల్ల ఎనిమిది గంటల స్థానంలో 12 గంటల పనివిధానం అమలుతో పాటు.. ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్ చట్టం మొత్తమే అమలు జరగవన్నారు. తక్షణమే కార్మిక వ్యతిరేక విధానాలు విడనా డాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నర్సింలు, రాజు, హరికృష్ణ, నందు, సంజీవ్, శాంత కుమార్, శ్రీశైలం, నాగ య్య ,రాములు, హనుమంతు, ప్రవీణ్ శ్రీనివాస్ ,వీరేశం, సంజీవరావు,ఆంజనేయులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమన్నారు.ఈ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ సీనియర్ నాయకులు వాజిద్ అలీ, తోషిబా పరిశ్రమ నాయకులు కోటేశ్వరరావు, శాండ్విక్ నాయకులు విష్ణు పాల్గొన్నారు.

నాలుగు కార్మిక లేబర్ చట్టాలను వ్యతిరేకిస్తూ.. ఆ చట్టాల ప్రతులను పట్టణంలోని జాతీయ రహదా రిపై దహనం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్యూరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఇప్పటికే సుమారు రూ.20కోట్ల మంది నిరుద్యోగులు ఉద్యోగాల్లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అదాని, అంబానీలకు దారాదత్తం చేశారన్నారు. కార్మికులకు, పారిశ్రామిక యాజమాన్యాలకు మధ్య దూరాన్ని పెంచి కార్మికులకు పూర్తి నష్టపరిచే విధంగా లేబర్ కోడ్‌లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తోషిబా ఐఎన్టీయూసీ నాయకులు సంజీవ్, సుధాకర్, కిర్బీ ఐఎన్టీయూసీ నాయకులు జాన్సన్, విజయ్ ఏషియన్ పెయింట్స్ హమాలి కార్మిక సంఘం నాయకులు రతన్‌సింగ్, అంబదాస్, రాజు, అసంఘటిత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేటలో కార్మికులతో కలిసి అందోల్ డివిజన్ సీఐటీయూ కార్యదర్శి డి. విద్యాసాగర్ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కార్మికుల హక్కులు, రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టాలను రద్దు చేయాలన్నారు.

రైతుల నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు నాగభూషణం,ఆటో కార్మికయూనియన్‌నాయకులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : స్థానిక అగ్రికల్చర్ ఆఫీస్ వద్ద స్వామి వివేకానందా విగ్రహం దగ్గర ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నారా యణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. ప్రభు త్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని బీజేపీ దెబ్బతీస్తున్నదని ఆరోపించారు. కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్, మున్సిపల్ యూనియన్ కార్మికులు ఏసు, రాజు, సాయమ్మ, లక్ష్మి, శకుంతల, సిద్ధమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల పరిధిలోని పంచాయతీ ప్రాంతమైన కాజీపల్లి పారిశ్రామిక వాడలో గల టిబిడిసి పరిశ్రమ గేటు వద్ద బ్లాక్ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

రాజీ మార్గమే రాజ మార్గం

- జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



రాజీ మార్గమే రాజ మార్గం అని.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడవచ్చు అని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. ఈనెల 28న చేపట్టనున్న జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాల న్నారు. జాతీయ మెగా లోక్‌అదాలత్, సైబర్ నేరాలు ఎన్‌బిడబ్ల్యూ ఎగ్జిక్యూషన్ గురించి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మెగా లోక్‌అదాలత్‌ను పురస్కరించుకొని వీలైనంతవరకు ఎక్కువ కేసుల్లో రాజీ కుదిర్చే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో ఇరువర్గాలు రాజీపడి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసులను క్లోజ్ చేసుకోవచ్చని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా బాధితులకు అందేవిధంగా చూడాలని, రూ.25 వేల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసుల్లో లోక్‌అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియ చేసుకోవచ్చన్నారు. ఎన్‌బిడబ్ల్యూ ఎగ్జిక్యూషన్ విషయమై స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసి, ఎన్‌బిడబ్ల్యూ ఎగ్జిక్యూషన్ అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాసంస్థల అశాస్త్రీయ పనివేళలు సవరించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆరు మేనేజ్మెంట్లలో ఉన్న గురుకుల పాఠశాలల్లో ఇటీవల ఇచ్చిన సమయపట్టిక విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉన్నదని.. వెంటనే ఆ పని వేళల్లో మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌యూఎఫ్ గురుకుల ఉపాధ్యాయుల జేఏసీ ఆధ్వర్యంలో డీఆర్ఓ పద్మజా రాణికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు మాట్లాడుతూ.. విద్యార్థులకు కనీస విశ్రాంతి లేకుండా 4 పీరియడ్లు ఏకధాటిగా, భోజనాలు సమయం ఇబ్బందికరంగా ఉన్న ప్రస్తుత టైం టేబుల్‌ను వెంటనే సవరించాలన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని, అన్ని పాఠశాలల్లో ప్రిన్సిపల్ పోస్టును ప్రమోషన్ ద్వారానే ఇవ్వాలని కోరారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు అనుగుణంగా జీవో. 317 ద్వారా దూర ప్రాంతాలకు పంపబడ్డ ఉపాధ్యాయులని తమ స్వంత జోన్లకు కేటాయించాలన్నారు. 010 పొద్దు కింద ఉపాధ్యాయుల జీతాలు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు జారీ చేసి ఉచిత వైద్యం అందించాలని, ఇప్పటికే పని చేస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, స్టాఫ్ నర్స్ అర్హతలు గల ఉపాధ్యాయులకు టీజీటీలుగా ప్రమోట్ చేయాలని, హాలిడే డ్యూటీలు చేస్తున్న ఉపాధ్యాయులకు సీసీఎల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పి.శ్రీనివాసరావు, నాయకులు మోసిన్, బసవరాజు, మల్లేశం, జనార్దన్, లింగం, సతీష్, వెంకటేశం, బసవరాజ్, ఫిరోజ్ పాల్గొన్నారు.

డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులను తిరిగి రప్పించాలి



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఉపాధ్యాయులను అక్రమ డిప్యూటేషన్ పద్ధతిలో ఇతర మండలాలకు డీఈఓ పంపించారని.. ఆ ఉత్తర్వులను రద్దు చేసి వారిని తిరిగి మండలానికి రప్పించాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిబంధన ప్రకారం ఆయా మండలాల్లో విద్యార్థులకు అనుకూలంగా డిప్యూటేషన్ చేయాలి.. కానీ జీవోను అడ్డుపెట్టుకొని అక్రమార్గంలో యుపిఎస్పిఎస్ నుండి సుమారు మునిపల్లి మండలం నుండి 6 మంది ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతం నుంచి సంగారెడ్డి, అమీనప్పూర్, పటాన్చెరు, అర్సి పురానికి అక్రమ డిప్యూటేషన్‌పై బదిలీ చేశారన్నారు. దీనిలో పెద్ద మొత్తం డబ్బులు చేతులు మారినట్టు ఆరోపించారు. మండలంలో ఒకవైపు ఉపాధ్యాయుల కొరత ఉండి.. ఇప్పటికే మనసాన్‌పల్లి పిఎస్, ఖమ్మంపల్లి యుపిఎస్ పాఠశాలలు మూతపడ్డాయన్నారు. యుపిఎస్ గార్లపల్లిలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ఒక ఉపాధ్యాయుని ఆర్సిపురానికి పంపించారన్నారు. ప్రస్తుతం ఆ పాఠశాల కూడా మూత పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇష్టం వచ్చినట్లు డిప్యూటేషన్‌పై డీఈఓ ఉత్తర్వులు ఇస్తున్నారని.. ఆయనపై చర్యలు తీసుకోవాలన్నారు.

అంగన్‌వాడీలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

నవతెలంగాణ-హత్నూర



అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ వారోత్సవాలను హత్నూర రైతు వేదికలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ఫర్విన్ షేక్, మండల పరిషత్ అధికారి శంకర్, సీడీపీఓ ప్రియాంక హాజరయ్యారు. ముందుగా చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, అలాగే గర్భిణులకు శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పోషణ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. అనంతరం బాలింతలకు, గర్భవతులకు శ్రీమంతాల కార్యక్రమం చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్ తీసుకొచ్చిన ఆహార పదార్థాలను పరిశీలించి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

'పారిశుధ్యం'పై చిత్రలేఖనం అభినందనీయం

నవతెలంగాణ-జహీరాబాద్



పారిశుధ్యాన్ని ప్రామాణికంగా చూపుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు వేసిన చిత్రలేఖనం.. వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు చూపిన ప్రతిభ ఎంతో అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వార్డు 4లో వున్న పాఠశాలలో ఎస్సె రైటింగ్ కాంపిటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అప్రిసియేషన్ సర్టిఫికేట్, మెమోంటోస్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంధ్యకుమారి, రాజ్ కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ



నవతెలంగాణ-మునిపల్లి

మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కు సంబంధించి గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ పత్రాలను లబ్ధిదారులకు ఎంపీడీఓ డాక్టర్ హరినందన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.500లకే ఎల్‌పీజీ సిలిండర్‌ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

అలాగే కంకోల్‌లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ కోసం రూ.2.45 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి మునిపల్లి మండలాధ్యక్షుడు సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ సర్పంచులు వీరన్న పాటిల్, మాజీ ఎంపీటీసీ పాండు, సుధాకర్ రెడ్డి, శివచంద్ర కుమార్ పాటిల్, నరేందర్ గౌడ్, అల్లాపురం నారాయణ, శంకరయ్య, నరేష్, అశోక్, షేక్ అలీ, సంగమేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు తవ్వారు.. పూడ్చడం మరిచారు

నవతెలంగాణ-సంగారెడ్డి

మరమ్మతుల కోసం మురుగునీటి కాలువను తవ్విన అధికారులు.. నెల రోజులుగా దానిని పూడ్చడం మరచి పోయారు. దాంతో అటు వైపు వెళ్లేవారు ఆందోళన చెందుతున్నారు. రాజంపేట హ్యాపీ హోమ్స్ ఎదుట ఉన్న మురుగునీటి కాలువ అటు పాదాచారులకు, ఇటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. భారీ వర్షాల నేపథ్యంలో వర్షపు నీరు వెళ్లేందుకు రోడ్డును పగలగొట్టి , మురుగు నీటి కాలువను తవ్వి ప్రాథమిక మరమ్మత్తులు చేసి వదిలేశారు. అయితే పూర్తి స్థాయిలో అధికారులు మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, SANGAREDDY
O.S.No.121 OF 2017

Between
Kumari C. Divyasree Reddy & another
...Plaintiffs
AND
Chilakamarri Padmamma others
...Defendants

To
Prateek Reddy, S/o.Late Madhusudhan Reddy, R/o.H.No. 2-14, Tellapur, R.C. Puram (M), Sangareddy District.

Take notice that, our clients C. Divyasree Reddy & another, have filed the suit for partition and separate possession of ancestral properties, succeeded through their father late C. Jaganmohan Reddy, vide O.S. No. 121 of 2017, on the file of II Additional District Judge, Sangareddy, Sangareddy District and the Hon'ble Court ordered for substitute of service on you in I.A. No. 214 of 2021 filed for restoration of the suit.

Hence, this Notice is issued to you intimating the next date of hearing in I.A. No.214 of 2021 in O.S. No. 121 of 2017 as 01-10-2024, on which date you are required to appear either in person or through an advocate, at 10.30 am, before the said Court, failing which the matter will be proceeded by the Court concerned, in your absence. Hence this notice.

MADHUSUDHAN REDDY KASI
ADVOCATE
Road No.1, Banjara Hills, Hyderabad
Cell: 98499 27445

IN THE COURT OF THE HON'BLE IV ADDL DIST JUDGE, AT: SANGAREDDY
E.P.No 32 of 2024
In
ARC.No. 16 of 2021

Between:
M/S.Shriram Finance ltd, Sangareddy Branch, Rep.By its authorised signatory N.Srinivas, S/o Abhireddy, Age:43 Years, Occ: Recovery Divisional Manager
...Decree-Holder
And
A.Kavitha & others
... Judgement-Debtors

J.Dr No.3.
1. M.Shiva Sai, S/o. Anandaiah, R/o H.No.4-6/A/5,Shanthi nagar Colony,Sangareddy Town & Dist, MRF Employee, Sadashivpet villge & Mandal, Sangareddy Dist.

Sir,

Please take notice that the above Decree Holder finance company has filed a suit aganist you and Jdr 3 others, for recovery of many of Rs. 1,36,035/- with costs and interest before the Hon'ble IV Addl Dist Judge, at: Sangareddy,the said matter posted for your appearance and counter if any, on 29-11-2024,at about 10-30 A.M.

Therefore you are hereby required to you attend before the Hon'ble IV Addl Dist Judge, at;Sangareddy, Either personally or through your counsel on 29-11-2024 ,at about 10-30 A.M filling which matter will be decided in your absence. Hence this notice.

Place: Sangareddy
Date: 21-09-2024

CH.BHOOPATHI
Advocates,Sangareddy.
Ph:9849161436

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో చేగుంట మండలంలో చందాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2005- 2006 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి 50 మంది హాజరై చిన్ననాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి చిలిపి చేష్టలు మదిలో కదలాయన్న అనుభూతిని పొందుతూ సంతోషంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ప్రస్తుతం జీవిస్తున్న పరిస్థితులలో వారి జీవితాలలో జరుగుతున్న సాధక బాధకాలను ఒకరికొకరు కబుర్లు చెప్పుకుంటూ సంతోషంగా ఆనందంగా సమ్మేళనంలో పాల్గొన్నారు.

మల్లంపేట పాఠశాలకు టేబుళ్లు బహూకరణ



నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేట గ్రామ ఉన్నత పాఠశాలకు టేబుళ్ళ కొనుగోలు కోసం అదే గ్రామానికి చెందిన కరణం శివతేజ జ్ఞాపకార్థం వారి తండ్రి సాయినాథ్ రావు నగదును బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మికి నగదును అందించారు. ఆయన వెంట మల్లంపేట మాజీ సర్పంచ్ బాపురెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సంతోష, ఎల్ కిషన్, అంగన్వాడి ఉపాధ్యాయులు కరణం కవిత ఆయా లక్ష్మి తదితరులున్నారు.

సాంఘీక బహిష్కరణ చట్టరీత్యా నేరం

- ఏ వ్యక్తినైనా కుల వృత్తి చేయాలని వత్తిడి తేవడం సరైంది కాదు
- పదిహేను మంది అరెస్టు, పరారిలో మరికొంత మంది
- పాతరోజులలాగా కొంత మంది కోసం తప్పులు చేయవద్దు
- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్

ఎవరినైనా కులవృత్తి చేయాలని వత్తిడి తీసుకురావడంతో పాటు చేయకుంటే సాంఘీక బహిష్కరణ చేయడం చట్ట రీత్యానేరమని ప్రతి ఒక్కకరు కలిసి మెలసి ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు మనోహరాబాద్ మండలంలోని గౌతోజిగూడ గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌ఎస్టీ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఏ వ్యక్తినైనా సాంఘీక బహిష్కరణ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఏ కులమైనా సరే ఏ వ్యక్తినైనా సరే కులవృత్తి చేయాలని లేదని కులవృత్తి చేయాలని వత్తిడి తేవడం కూడా నేరమన్నారు. కొంత మంది పెద్ద మనుషుల మాటలు నమ్మి వారి మాటలు పట్టించుకుంటే ఎంతవారినైనా చట్టం వదిలిపెట్టదన్నారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఒక దళిత కుటుంబాన్ని అన్ని రకాలుగా హింసిచడం జరుగుతుందని, అలాగే వారికి ఇంటి పర్మిషన్ ఇవ్వకుండా, నల్లా కనెక్షన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని వారు ఫిర్యాదులు చేశారని తెలిపారు. చట్టం అంటే భయంలేకుండా ఉంటే ఎన్ని రోజులు కొనసాగదన్నారు. ప్రతి ఒక్కరు చట్టానికి లోబడే ఉండాలని సూచించారు. ఇబ్బందులకు గురిచేసే వారు వారి కులంవారైనా సరే వారిపైనా కూడా కేసులు నమోదవుతాయని సూచించారు. ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని కలిసి మెలసి ఉండాలనే ఆలోచనలో ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. ఒకవేళ కేసులు ఎక్కువైతే గ్రామానికి మంచి పేరురాదన్నారు. ఇప్పటి నుంచి ఆ కుటుంబాన్ని ఎవరైనా వేరుచేయాలనే ఆలోచనలేకుండా చేయాలనే ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చంద్ర మండలంలోకి వెళ్లి అక్కడ మన ముద్రను వేసి వస్తున్న ఈ కాలంలో ఇంకా కుల బహిష్కరణలు చేయడం అవివేకమన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు 15 మందిని అరెస్టు చేయడం జరిగిందని, మరి కొంత మంది



పరారిలో ఉన్నారని, వారు కూడా తొందరగా రావాలని సూచించారు. చట్టాలపై అవగాహన లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో మరెక్కడ జరకూడదని ఆయన పేర్కొన్నారు. ఒక సారి కేసు అయింది మళ్లీ వారిని ఏమైనా అన్నా ఏంకాదని అనుకొవద్దన్నారు. వారి జోలికి వస్తే వారిపై కేసులు జరుగుతూనే ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కలిసి మెలసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, డీఎస్‌పి వెంకట్‌రాంరెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ కౌశిక‌రెడ్డి, ఆర్ఐ దీక్షిత్, ఎస్ఐ సుబాష్‌గౌడ్‌లతో పాటు అన్ని శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ కౌన్సిలింగ్



- ఆర్‌సిఓ సంతోషి

నవతెలంగాణ-కౌడిపల్లి

బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ కౌన్సిలింగ్ నిర్వహించారు. సోమవా రం మండల పరిధిలోని తునికి మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఆర్‌సిఓ సంతోషి బ్యాక్ లాగ్ ఖాళీల కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్సిఓ సంతోషి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 33 స్కూల్స్ ఉన్నాయని అందులో 5 నుంచి 8వ తరగతి వరకు 400 ఖాళీలు ఉన్నట్లు ఆమె తెలిపారు. ఒక్క సీటుకు నలుగురు విద్యార్థులను పిలిచామని ఎవరికి మెరిట్ ఎక్కువగా ఉంటే వారికి ఆ సీటును కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిబాబు, సిబ్బంది సుష్మ భాగ్యలక్ష్మి, రాజేందర్, బాబు ,స్వాతి పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి



నవతెలంగాణ-నార్సింగి

మండల తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2 గం ల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించామని తహసీల్దార్ షేక్ కరీం తెలిపారు. మండల ప్రజలకు రేషన్ కార్డులు, రెవెన్యూ పరమైన, గ్రామ పంచాయితీకి సంబంధించి పాలనాపరమైన సమస్యలు ఉన్నా ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్నారు. సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.

ఎమ్మెల్యే సునీత రెడ్డి ఇంటిపై దాడి పట్ల ఖండన



నవతెలంగాణ-కౌడిపల్లి

ఎమ్మెల్యే సునీత రెడ్డి ఇంటిపై ఆదివారం రాత్రి జరిగిన దాడిని మండల బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రామా గౌడ్ తీవ్రంగా ఖండించారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల సహనాన్ని చేతగానితనంగా భావించవద్దన్నారు. హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డిపై దాడుల అనంతరం ముఖ్యమంత్రి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ నాయకులను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు. కొంత మంది కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇలాంటి దాడులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, లేని యెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి



- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 28న జిల్లా కోర్ట్‌లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా ఎస్‌పి సిబ్బందికి సూచించారు. లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ , కోర్ట్ కానిస్టేబుళ్ళు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. ఈ రాజీ కేసులు మెదక్ పట్టణంలోని 8వ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జ్ కోర్ట్ ఆవరణలో ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌పీ ఉదయ్‌కుమార్ రెడ్డి సూచించారు.

న్యాయం చేయాలని ప్రజావాణిలో వృద్ధురాలి ఫిర్యాదు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఘనపూర్ గ్రామ పరిధిలోని 792 సర్వే నంబర్ లో తను కొన్ని సంవత్సరాల నుంచి కాస్తూ కబ్జాలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్నానని దోమల నాగమణి తహశీల్దార్ విజయలక్ష్మికి ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదు చేశారు. కబ్జాలో ఉన్న తనభూమి రికార్డు ప్రకారం తక్కువగా ఉందని, తనకు న్యాయం చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో స్పందించిన తూప్రాన్ తహశీల్దార్ విజయలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ప్రభుదాస్‌లు దరఖాస్తులు పరిశీలిస్తామన్నారు.

ప్రజావాణి సమస్యలు పరిష్కరిస్తాం

నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేట రెవెన్యూ కార్యాలయంలో నూతనంగా ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా 12 భూ సంబంధిత సమస్యలపై వినతులు వచ్చాయని తహశీల్దార్ సతీష్ వెల్లడించారు. ఏఏ భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తహశీల్దార్ తెలిపారు. మండల పరిధిలోని రైతులు ఏ భూ సమస్యలున్నా తమకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మికుల నిరసన





ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలి

- ప్రజావాణిలో 148 దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం148 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు అర్జత మేరకు సమస్యలు పరిష్కార దిశగా కృషి చేయాలని, పరిష్కారం కాని సమస్యలపై ప్రజలకు వివరిస్తూ ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం ఏర్పరిచే విధంగా చూడాలన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులు వివరాలను తెలియజేశారు. ధరణి- 50, రైతు రుణమాఫీ-09, డబుల్ బెడ్ రూమ్-05, ఇతర సమస్యలు-84 మొత్తం 148 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, డిపిఓ యాదయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- 29 కార్మిక చట్టాలనే యధావిధిగా అమలు చేయాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులందరూ బ్లాక్‌డేగా పాటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మెదక్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మెదక్ జిల్లా కోశాధికారి కే నరసింహ మాట్లాడుతూ 2019లో వేతనాల కోడ్‌ను 2020లో ఐఆర్‌కోడ్, ఓఎస్ హెచ్ కోడ్‌ను సామాజిక బాధ్యత కోసం మొత్తం 4 లేబర్ కోడ్‌లుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిందన్నారు. అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో ఈ నాలుగు లేబర్ కోడ్‌లను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. కార్మికవర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడదారులకు కట్టబెట్టిందన్నారు. దీంతో కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందన్నారు. పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యజమాన్యాలకు కొమ్ము కాస్తూ నాలుగు సంవ్సరాలుగా ఈ లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, రెండు సార్లు దేశ వ్యాప్త సమ్మెలు సమరశీల ఉద్యమాలు జరిపినప్పటికీ బీజేపీ ప్రభుత్వం లెక్కచేయలదన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా లేబర్ కోడ్‌లను వ్యతిరేకించినప్పటికీ బీజేపీ కార్మిక వర్గానికి ద్రోహం చేయడానికి నిర్ణయించు కుందన్నారు. యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె, పని గంటలు అక్రమ తొలగింపులు మహిళా కార్మికుల హక్కులు ఆరోగ్యం సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే ఈ లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి గత 29 పాత కార్మిక చట్టాలని అమలు చేయాలన్నారు. ఈ లేబర్ కోడ్‌ల వల్ల కార్మికుల చట్టపరమైన కనీస హక్కులు కోల్పోతారన్నారు. కార్మిక చట్టాల ద్వారా లభించిన అనేక హక్కులు రద్దు చేయబడతాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి పాత 29 కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. లేని పక్షంలో కార్మికులను సంఘటితం చేసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయిలు, జట్టయ్య, కుమార్, నవీన్, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

27న ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి మహా గర్జన

- అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలి
- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్



నవతెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడిచినా రాష్ట్ర విద్య రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ అన్నారు. హాస్టల్ వసతులు లేక అద్దె భవనాల్లో కొన సాగుతున్నాయన్నారు. వాటికి సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరలకనుగుణంగా మెస్ చార్జిలను 3 వేలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 7వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యాపకుల కొరతతో తెలంగాణ విద్యారంగం నేడు సంక్షోభంలో ఉందన్నారు. ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడ నిధులు ఇవ్వడం లేదని, ప్రభుత్వ అండతోనే కార్పొరేట్ మాఫియా కోచింగ్ సెంటర్లు ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్లు ర్యాంకులు ఆశ చూపి లక్షల రూపాయలు దండుకుం టున్నారన్నారు. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఫీజులు విపరీతంగా పెంచి సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో ప్రభుత్వ యూనివర్సిటీలలో కళాశాలలో పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాపోయారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వంపైన మండిపడ్డారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27న జరిగే విద్యార్థి మహాగర్జన ఇందిరా పార్క్ హైదరాబాదులో జరుగుతుందన్నారు. వేలాదిగా విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా నాయకురాలు కార్తీక్, అజయ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

- జిల్లా అదనపు ఎస్‌పి అడ్మిన్ ఎస్.మహేందర్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు ఎస్పి మహేందర్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్‌పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్‌పి అడ్మిన్ ఎస్.మహేందర్ నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట: మండల కేంద్రానికి చెందిన గేరిగంటి కుమార్ గత వారం రోజుల క్రితం మరణించాడు. అతని కుటుంబానికి పెద్దమ్మ తల్లి యూత్ తరపున రూ. 5000ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి యూత్ సభ్యులు గేరిగంటి బాబు, పంజా బాబు, జాల భాను,రవి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలం రామయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇండస్ మెడికేర్ కంపెనీ ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన ప్ల కార్డులతో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, కంపెనీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, 2019లో వేతనాల కోడ్‌ను, 2020లో ఐఆర్ కోడ్, ఓఎహెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిందన్నారు. అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందన్నారు. కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందన్నారు. పార్లమెంట్లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాసిందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని రెండు సార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకించినప్పటికీ బిజెపి కార్మికవర్గానికి ద్రోహం చేయడానికే నిశ్చయించుకుందన్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయన్నారు. కార్మికవర్గ హక్కులకు ఉరి తాళ్ళుగా మారిన ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, ప్రతిఘటించాలన్నారు. ప్రభుత్వరంగాన్ని ఆధారం చేసుకొని విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థలు లక్షల కోట్ల రూపాయలు లాభాలను ఆర్జిస్తున్నాయన్నారు. ప్రైవేటీకరణ అంటే ప్రభుత్వరంగాన్ని ముక్కముక్కలుగా (రిటైల్గా) అమ్ముకుండా నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పథకం పేరుతో ప్రభుత్వరంగాన్నే హోల్‌సెల్గా అమ్మేయడానికి నిర్ణయించడం అత్యంత ప్రమాదకరమన్నారు. ప్రస్తుతమున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల చట్టపరమైన కనీస హక్కులను హరిస్తున్నదన్నారు. వీటి వల్ల ప్రభుత్వరంగ కార్మికులు, ట్రేడ్ యూనియన్ల హక్కులు కోల్పోతాయన్నారు. జీతాల పెంపుదల కోసం కార్మికులకున్న బేరసారాల హక్కులను కోల్పోయే ప్రమాదమున్నదని, కొత్త ట్రేడ్ యూనియన్ల నమోదు ప్రక్రియపై తీవ్ర ఆంక్షలు విధించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలేష్, రావు, రమేష్, సత్యనారాయణ,పూర్నేష్, శ్రీనివాస్, స్వామి, విక్రమ్, సుధాకర్, రమేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనుల్లో అన్ని అవకతవకలే

- తనిఖీ బృందం వెల్లడి
- ఒక్క ఇంట్లో ఇద్దరికి జాబ్ కార్డు ఉన్నట్లు వెల్లడి



నవతెలంగాణ-వెల్దుర్తి

గ్రామ మండలంలోని 30 గ్రామపంచాయతీలలో చేపట్టిన ఈజీఎస్ సామాజిక తనిఖీ పనులలో అన్ని అవకతవకలు జరిగినట్లు తనిఖీ నిర్వహించిన డిఆర్పీలు బట్టబయలు చేశారు. ఈ నెల 11 నుంచి 22 వరకు ఆయా గ్రామపంచాయతీలో నిర్వహించిన సోషల్ ఆడిట్లో జరిగిన అవకతవకలపై సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏపీ డి రంగాచారి శ్రీహరి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించిన డిఆర్పీలు 14వ విడత సామాజిక తనిఖీలు నిర్వహించిన డిఆర్పీలు వేదికపై చదివి వినిపించారు. సీసీ మెజర్మెంట్లు పనిచేయకుండా డబ్బులు అందజేసినట్లు తెలిపారు. ఒకే ఇంట్లో ఇద్దరికి జాబ్ కార్డు నుంచి ఒకరు చేస్తే ఇద్దరికీ కలిపి డబ్బులు వేశారని అధికారుల ముందు బట్టబయలు చేశారు. ప్రజా వేదికపై ఉన్న అధికారులు రికవరీ చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడి రంగాచారి శ్రీహరి హెచ్ ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి క్యూ సి అరుణ 14 మంది డిఆర్పీలు వచ్చారని తెలిపారు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ జిల్లా నాయకుడు సరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ గతంలో ఈజీఎస్ పనుల్లో అవకతవకలు జరిగాయని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రజాప్రతినిధులు తమ సొంత పనులకు కూలీలను వాడుకున్నట్లు వేదిక దృష్టికి తీసుకోవచ్చారు. పకడ్బందీగా చర్యలు చేపట్టి రికవరీ చేయవలసిందిగా కోరారు.

డ్వాక్రా మహిళా సభ్యురాలిపై సీఏ భౌతిక దాడి

- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



నవతెలంగాణ-తూప్రాన్

డ్వాక్రా మహిళా గ్రూపు సభ్యురాలు పాంపండ ప్రియాంక డబ్బులు కట్టలేదని ఇంటికి వెళ్లి దాడి చేసిన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని వట్టూర్ గ్రామంలో ఆదివారం రాత్రి 9:00 గంటలకు చోటుచే సుకుంది. ఆదివారం రాత్రి 9:00 గంటల ప్రాంతంలో డ్వాక్రా మహిళా గ్రూప్ సిఏగా పనిచేస్తున్న సంతోష ఒక గ్రూప్ లోని సభ్యురాలు పాంబండ ప్రియాంక డబ్బులు కట్టలేదని వారి ఇంటికి వెళ్లి ఆమెను విచక్షణారహితంగా చీపురుతో కొడుతూ, కాళ్లతో తన్నుతూ దాడి చేసిందని బాధితురాలు వాపోయారు. ఈ మేరకు బాధితురాలు తూప్రాన్ పోలీస్ స్టే షన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు అధ్వానంగా ఉండ దంతో, తన భర్తకు పనిలేనందున, తాను గత మూడు నెల లుగా చిట్టి డబ్బులు కట్టలేదని తెలిపారు. తాను గ్రూపులోని ఏజెంట్‌తో ఈ విషయంపై గతంలో మాట్లాడగా, ఆమె తర్వాత మిత్తితో సహా కట్టుమని తనకు సూచించారన్నారు. కానీ డ్వాక్రా మహిళా గ్రూపుల్లో సిఏ గా పని చేస్తున్న సంతోష అనే ఉద్యోగిని వ్యక్తిగత దూషణతో, తమ ఇంటికి రాత్రి పూట వచ్చి తనపై భౌతిక దాడి చేశారని తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానన్నారు.

అంబేద్కర్ కమ్యూనిటీ భవనం మంజూరు చేయాలి

- మాల మహానాడు మండల అధ్యక్షుడు



నవతెలంగాణ-నిజాంపేట

స్వాతంత్రం సిద్ధించి దాదాపు 77 సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటికీ మండల కేంద్రంలో మాల కులస్తులకు అంబేద్కర్ కమ్యూనిటీ హాలు లేకపోవడం శోచనీయమని మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రమేష్‌కు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మంజూరి గురించి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని మాల కులస్తులు ఎలాంటి చిన్నపాటి పండగలు చేసుకోవాలన్నా అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. చెట్ల కింద టెంట్లు వేసి వివాహాలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫంక్షన్ హాల్‌లో పెళ్లిళు చేసే స్తోమత లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితులకు మాత్రం న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అధికారులకు ప్రజా ప్రతినిదులకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, కాని ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు స్పందించి వెంటనే మాల కులస్తులకు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వేడుకున్నారు.

ప్లాస్టిక్ నిర్మూలన ప్రతి పౌరుడి బాధ్యత

- స్టీల్ బ్యాంకును వినియోగించుకుందాం
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

మానవాళికి పెనుభూతంగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పైన ఉందని దానికి ప్రత్యామ్నాయంగా ఫంక్షన్‌ల్లో స్టీలు ప్లేట్లు ,స్టీలు గ్లాసులను వాడాలని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టీల్ బ్యాంకు ను ప్రతి ఒక్కరం వినియోగించుకుందామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో మెప్మా సౌజన్యంతో రాజరాజేశ్వర, సంతోషిమాత స్లమ్ సమైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "స్టీల్ బ్యాంకు" కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళా సమాఖ్యలను, మెప్మా సిబ్బందిని అభినందించారు. వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్లాస్టిక్ భూతం మానవాళిని వెంటాడుతుందని దాన్ని నివారించేందుకు స్టీల్ వాడకాన్ని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్, కౌన్సిలర్‌లు యాదగిరి, మెప్మా సీఓ రేణుక, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యానికి మేలు

నవతెలంగాణ-నంగునూరు



గర్భవతులు, బాలింతలందరూ పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ స్వరూప సూచించారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో సెక్టార్-1 ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, తల్లులకు తీసుకోవాల్సిన ఆహార అలవాట్లను అంగన్వాడీ టీచర్లు , వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఆకు కూరలు, పాలు, గుడ్లు, క్యారెట్, బీట్ రూట్, బెల్లం, నిమ్మ, మునగ కాయలు తినాలని చెప్పారు. గర్భవతులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్వరి, ఏఎన్ఎం సామ్రాజ్యం, రజిత, పోషణ అభియాన్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. అల్లుకున్న తీగలు

- విద్యుత్తు అధికారుల తీరుకు సాక్ష్యం.. నిలువెత్తు ఈ స్తంభాలు

నవతెలంగాణ-మర్కుక్



విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది ఈ విద్యుత్తు స్తంభాలు. మండలంలోని ఎర్రవల్లి గ్రామ సామూహిక ఫంక్షన్ హాల్ వద్ద, ఎర్రవల్లి సబ్ స్టేషన్ ఎదుట ఉన్న విద్యుత్తు స్తంభంపై పిచ్చిమొక్కలు ఎగబాకి ప్రమాదకరంగా మారాయి. పిచ్చిమొక్కలు స్తంభాన్ని అల్లుకోవడంతో ఫంక్షన్ హల్ కు వచ్చే వ్యక్తులు చిన్నపిల్లలు విద్యుత్తు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. చేతులు కాలక ఆకులు పట్టుకోవడం అంటే ఇదే మరి.

ఛలో హైదరాబాద్ బయలుదేరిన కార్మికులు

నవతెలంగాణ-సిద్దిపేట



ఛలో హైదరాబాద్ లేబర్ ఆఫీస్ ముట్టడి రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు తాము తరలి వెళ్తున్నట్లు భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం తెలిపారు. సోమవారం అయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేబర్ ఆఫీస్ ముట్టడికి వెళుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు హైదరాబాద్ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

నీటి యాజమాన్య పద్దతులపై ఏఈఓలకు శిక్షణ

నవతెలంగాణ-కొండపాక



వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రద్ధగా విని తక్కువ నీటితో పంటల సాగు గురించి రైతులకు శిక్షణ ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక తెలిపారు. నేల, నీటి యాజమాన్య శిక్షణ, పరిశోధన సంస్థ వాలంటరీ వారు నేషనల్ వాటర్ మిషన్ జలశక్తి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం వారి సౌజన్యంతో సిద్దిపేట్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు నీటి సంరక్షణ, నీటి యాజమాన్యం పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం కుకు నూర్ పల్లి రైతు వేదిక లో ప్రారంభించారు. ఈ శిక్షణలో భాగంగా ముందుగా నెట్ ఆఫ్ ఇరిగేషన్ లిమిటెడ్ డీజీఎం ఏ సుబ్బారావు బిందు, తుంపర సేద్యం పై అవగాహన కలిగించారు .అలాగే డాక్టర్ ఎస్ సింధుజ అసిస్టెంట్ ప్రొఫెసర్ కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ నుంచి పూలు, కూరగాయల సాగు పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే సునీత , వాలంటరీ వ్యవసాయ అధికారి ఎస్ అన్నపూర్ణ , కుకునూరుపల్లి వ్యవసాయ అధికారి గోవిందరాజు పాల్గొన్నారు

లబ్దిదారులకు 'మహాలక్ష్మి' మంజూరి పత్రాలు

నవతెలంగాణ-సిద్దిపేట



మహాలక్ష్మి పథకం కింద ఎల్పీజీ సబ్సిడీ ప్రొసీడింగ్ కాపీలను లబ్దిదారులకు అందించినట్లు 18వ వార్డు కాంగ్రెస్ నాయకులు సీతబాలు తెలిపారు. సోమవారం 18వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని, ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం చెందిందని అన్నారు. నియోజక ఇంఛార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఆదేశాలతో లబ్దిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు, వార్డు ప్రజలు, తది తరులు పాల్గొన్నారు.

చింతల్ చెరువు కట్ట పరిశీలన

నవ తెలంగాణ-సిద్దిపేట



చింతల్ చెరువు కట్ట, కరీంనగర్ రోడ్డు వైపున సమస్యలు ఉన్నాయని మెర్గు మాధవ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ సోమవారం పరిశీలించారు. చెరువు కట్టపై ఉన్న పిచ్చి మొక్కలు, చీదు డ్రోజర్ సహాయంతో తొలగించాలని అధికారులను ఆదేశించారు. కట్ట పైన పడిపోయి ఉన్న రైలింగ్‌ని సరిచేయలని ఏఈని ఆదేశించారు. చెరువు కట్టపై చిన్న మొక్కలు, పూల మొక్కలను లేదంటే ఈత వనాలను నాటాలని సిబ్బందిని ఆదేశించారు. బతుకమ్మ పండగ రానున్న దృష్ట్యా కట్టపై మరమ్మత్తులు, పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని ఆదేశించారు.

వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

- పూర్వ వీఆర్ఏలు వినతి

నవతెలంగాణ-బెజ్జంకి



గత ప్రభుత్వం తీసుకువచ్చి అమలు చేసిన జీఓ 81 వలన కనీస ఆర్థిక భద్రత లేకుండా ఉద్యోగ విరమణకు చేరువయ్యామని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పూర్వ వీఆర్ఏలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్ యందు డిప్యూటీ తహసీల్దార్ గోపాల్ రెడ్డికి వారసత్వ ఉద్యోగాలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లేలా పూర్వ వీఆర్ఏల హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో వినతిపత్రమందజేశారు. అయా గ్రామాల పూర్వ వీఆర్ఏలు హజరయ్యారు.

విద్యార్థికి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ముచ్చింతల్లోని ఆధ్యాత్మిక కేంద్రమైన వికాస తరంగిణి, ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో హుస్నాబాద్ పట్టణంలోని సీవీ.రామన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని కంసాని చరణి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు రూ.3వేల నగదు బహుమతి అందుకుంది. విద్యార్థిని జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమవారం కాయిత నారాయణ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థిగా నిరంతరం పుస్తక పఠనం ద్వారా ఇలాంటి విజయాలు ఎన్నైనా సాధించవచ్చని పేర్కొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సోమవారం మండల నోడల్ అధికారి రచ్చ కిష్టయ్య, కడవెరుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులకు పలు సూచనలు చేశారు. అనంతరం తరగతి గదిలో ఉపాధ్యాయ సామర్థ్యాలను పరిశీలించి టీఎల్ఎంతో గణిత శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు నిరూపమ, మాధవిలను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలను అన్నిరంగాల్లో ముందుకు నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టె అయిలయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి, పద్మవిజయ్ కుమార్, మనోజ్ కుమార్, స్వామి పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా బ్లాక్ డే
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ





నవతెలంగాణ-గజ్వేల్

కార్మిక కోడులను వెంటనే రద్దు చేయాలని, 12 గంటల పని విధానం అమలు చేయాలనే ఆలోచన విరమించుకోవాలని సీ ఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. అందులో భాగంగా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు అన్నిటిని రద్దుచేసి యజమానియాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు. గత నెలలో మహారాష్ట్రలో కార్మిక మంత్రులు ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాష్ట్రాల్లో రూల్స్ ఫ్రేమ్ చేయాలని ఒత్తిడి తీసుకొస్తుందని, కార్మికులను నష్టం చేసే విధంగా 12 గంటల పని విధానం అమలు చేయాలని బలవంతం చేస్తుందని అన్నారు. నూతన కోడ్ల ద్వారా యజమాని లాభాలు మరింత పెంచే విధంగా ఉన్నాయని అన్నారు. కార్మిక సంఘాలు లేకుండా లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు సంఘాల రిజిస్ట్రేషన్లు , పద్ధతులను మరింత కఠినతరం చేసి పరిశ్రమల్లో సంఘాలు లేకుండా యజమానితో బారసాల లేకుండా రూల్స్ ఫ్రేమ్ చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ముక్కలు ముక్కలుగా అమ్మి ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తుందని అన్నారు. నవరత్న మహారత్న ఇలాంటి బీహెచ్ఈఎల్ ఎల్ఐసీ విశాఖ స్టీల్ ప్లాంట్ హెచ్ఐఎల్ అనేక డిఫెన్స్ సంస్థలు కార్పొరేట్ అంబానీ, ఆదానీలకు అమ్మేందుకు మార్గం సుగమాగం చేసిందని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రాజగోపాల్, మల్లయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్లాక్ డే సందర్భంగా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడీ బజార్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో కలిసి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇప్పకాయల శోభ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయకుండా ఆపాలని, బొగ్గు బ్లాక్‌లను వేలం పాట వేయడాన్ని నిలిపి వేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరీమానాలు తగ్గించడాన్ని మానుకోవాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు ఐఆర్ పెన్షన్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ చేర్యాల పట్టణ కన్వీనర్ రాళ్లబండి భాస్కర్, మున్సిపల్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.



నిర్వాసితులను ముంచిన గత ప్రభుత్వం

- హామీల అమలు తర్వాతే పనులు చేపట్టాలి
- నిర్వాసితులకు వెంటనే ప్లాట్ల పంపిణీ చేయాలి
- వర్గల్‌లో ఆందోళనకు దిగిన భూ నిర్వాసితులు

నవతెలంగాణ-వర్గల్

పరిశ్రమల ఏర్పాటు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం నమ్మించి గొంతు కోసి, నిండా ముంచిందని, తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేసిన తర్వాతే పరిశ్రమలు నెలకొల్పాలని సోమవారం భూ నిర్వాసితులు వర్గల్ శివారులో ఆందోళనకు దిగారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూసేకరణ సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎకరాకు రూ.కోటి విలువ చేసే మంచి వ్యవసాయ స్థలాలను టీఎస్ఐఐసీ ఎకరాకు రూ.10 లక్షల లోపు ఇచ్చి చేతులు దులుపేసుకుందని, పరిశ్రమలకు రు కోటికి విక్రయిస్తూ తమకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి కలెక్టర్, అప్పటి మంత్రి భూ సేకరణ సందర్భంగా ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయకుండానే తమ స్థలాలను పోలీసుల బెదిరింపులతో స్వాధీనం చేసుకుందని ఆరోపించారు. వర్గల్ శివారులోని సర్వే నెంబర్లు1495, 1510 లలో భూములు కోల్పోయిన బాధితులు కోర్టును ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోగా, పోలీసుల సహాయంతో పలు కంపెనీలు నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. హామీలు, ప్లాట్లు, ప్యాకేజీలు పూర్తిస్థాయిలో వర్తింప చేసిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని తాము కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని చెప్పారు. అలాగే కొంతమంది నిర్వాసిత రైతులకు నష్టపరిహారంతో పాటు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని దానిపై రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని నిర్వాసిత రైతులు హెచ్చరించారు.

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- డీఆర్ఓ నాగరాజమ్మ







నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డీఆర్ఓ నాగరాజమ్మ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీదారుల నుంచి ఫిర్యాదులు 81 స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజమ్మ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జీదారులు ఎంతో ఆశతో కార్యాలయానికి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యం అని జిల్లా అధికారులకు తెలిపారు. వెంకటాపూర్ గ్రామం మండలం(రూరల్) సిద్దిపేట జిల్లాకు చెందిన వ్యవసాయ రైతులు 104 మంది సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం ప్రజావాణిలో వెంకటాపూర్ గ్రామం రైతులకు రుణమాఫీకి అన్ని అర్హతలు ఉన్న రుణమాఫీ కాలేదని, రుణమాఫీ చేయాలని రైతులకు రుణమాఫీ 2 లక్షల వరకు హామీ ఇచ్చి మోసం చేసిందని ఫిర్యాదు చేశారు. జిల్లాలో రైతులకు చాలామందికి రుణమాఫీ కాలేదని బండి శ్రీకాంత్ బిఆర్ఎస్ మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు అన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సిద్దిపేటవారి ఆధ్వర్యంలో పురపాలక సంఘం పరిధిలోని నివాసులు, యజమానిలు మా ప్రాంతాలలో దుకాణాల ముందు కొనోకార్పస్ చెట్లు ఉన్నాయి అన్నారు. ఆ చెట్ల కారణంగా శ్వాస సంబంధిత సమస్యలు, అలర్జీ, ఆస్తమా ఇతర ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. నిత్యం దుకాణాలకు వచ్చి పోయే ప్రజలు బాధపడుతుంటే మరో పక్క చెట్లు రహదారుల మీదుగా పెరిగి ట్రాఫిక్ సమస్యలు కలిగించడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో భూ సంబంధిత రెండు పడకల గదులు ఇండ్లు, ఆసరా పింఛన్లు , ఇతరాత్ర మొత్తం కలిపి 81 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీపీడి జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ళ సమస్యలకు పరిష్కారం చూపాలి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
- కేవీపీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బక్కేపల్లి బాలకిషన్





నవతెలంగాణ-గజ్వేల్

సంక్షేమ హాస్టల్లోని సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బక్కేపల్లి బాలకిషన్, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, నాయకులు తలారి దుర్గయ్య, దాస్, బాలరాజు, వెంకటేష్ అన్నారు. మంగళవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుంచి ఛలో సంక్షేమ భవన్ బయలుదేరి గజ్వేల్‌కు చేరుకున్నారు. ఇక్కడి నుంచి హైదరాబాద్ సాంఘిక సంక్షేమ భవన్ ముట్టడికి బయలుదేరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్, ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని కనీస వసతులు లేకుండా బిల్డింగ్లు ఉన్నాయన్నారు. జగదేవపూర్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కొండపాకలో ఒక ప్రయివేట్ బిల్డింగ్ లో కొనసాగుతుందని అక్కడ 600 మంది విద్యార్థులు ఉంటే నాలుగు టాయిలెట్స్ ఉన్నాయని అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. చుట్టు ప్రహరీ కూడా లేదని విద్యార్థులకు మూత్రశాలలు మరుగుదొడ్లకు తలుపులు లేవని అన్నారు. మర్కుక్‌లో ఉన్న పోలీస్ క్వార్టర్స్ భవనాన్ని జగదేవపూర్ బాలికల సోషల్ వెల్ఫేర్ కు కేటాయించారని బిల్డింగ్ లోకి మార్చడం లేదని అన్నారు. జగదేవపూర్ ప్రిన్సిపాల్ కమిషన్లకు కక్కుర్తి పడి బిల్డింగ్ లకు మారడం లేదని అన్నారు. అధునాతమైన బిల్డింగ్ మర్కుక్ లో ఉందని అక్కడ మారితే పిల్లలకు అన్ని విధాల సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చేసుకుని జగదేవపూర్ బాలికల పాఠశాలను మర్కుక్ భవనములకు తక్షణమే మార్చాలని కోరారు. లేనిపక్షంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జి రూ.2500 పెంచాలని, టీహెచ్ విద్యార్థులకు ప్యాకెట్ మనీ రూ.2 వేలు ఇవ్వాలని, 173 అద్దె భవనాల స్థానంలో సొంతభవనాలు నిర్మించాలని, పెచ్చులు ఊడుతున్న భవనాలను తక్షణమే మరమ్మతులు చేయించాలని అన్నారు. మెనూ అమలుకు టెండర్లు పిలవాలని మెనూ ప్రకటన చేసే సక్రమంగా అమలు చేయాలని అన్నారు. ప్రహరి గోడలు నిర్మించి నైట్ వాచ్మెన్ సెక్రటరీ నియమి ంచాలని సరిపడా బాత్రూంలో మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు. డీఏహెచ్ హాస్టల్లో కేటరింగ్ పద్ధతిని తొలగించి రెగ్యులర్ లేదా అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను నియమించాలని అన్నారు. హాస్టల్ నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తలారి దుర్గయ్య పొట్టోల దాసు, కాసుల బాలరాజ్ ,ఎడమ వెంకటేశం పాల్గొన్నారు.

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

గజ్వేల్ఎస్టీ హస్టల్‌తో పాటు జిల్లాలోని సాంఘీక సంక్షేమ హస్టళ్ళ సమస్యలను పరిష్కరించాలని సోమవారం సిద్దిపేట్ కలెక్టర్ కార్యాలయంలో గ్రివెన్స్‌లో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అధికారులను కొరారు. ఈ సందర్భంగా వారికి దృష్టికి గజ్వేల్ ఎస్టీ హస్టల్ లో స్లాబ్ పెచ్చులూడినాయి, కిటికిలు విరిగాయి, ట్రంక్ పెట్టెలు, గ్లాసులివ్వలేదని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ కాస్మొటిక్ చార్జీలు చెల్లించాలని, శిథిలావస్థలో ఉన్న హస్టల్‌లు, అద్దె భవనాల్లో నడుపుతున్న హస్టళ్ళకు నూతన భవనాలు నిర్మించాలని, స్థానికంగా ఉండని వార్డెన్‌లపై చర్యతిసుకొవాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హస్టల్ విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం, శానిటైజ్ చేయాలని, ట్యూటర్స్‌ను నియమించాలని, మెను ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టెవిధంగా అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు.

చిత్తశుద్ధితో పనిచేస్తే దేశం ఎప్పడో బాగుపడేది...!

- వనరులున్న అభివృద్ధి శూన్యం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పాలకులు చిత్తశుద్ధితో పనిచేస్తే దేశం ఎప్పడో బాగుపడేదని, పాలకుల మూలంగానే దేశం ప్రజాస్వామ్యం ఖుని అవుతుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం చాడ వెంకటరెడ్డి కమ్యూనిస్టు దేశమైనా వియాత్నాం స్టడీ టూర్ పర్యాటక ముగించుకొని సీపీఐ కార్యాలయంకు విచ్చేసిన సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులు చాడ వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో అనేక వనరులు పుష్కలంగా ఉన్నాప్పటికి దేశంలో నిరుద్యోగంతో యువత పేదరికంతో ప్రజలు అల్లాడిపోతున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం నిర్మిలన చేయాలనే ఉద్దేశంతో నేటి యువత ముందుండి ప్రజా పోరాటాలకు సన్నద్దం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్, సిని రచయిత గాయకులు తైలం మురళి మధు, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, పిట్టల బాలయ్య, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్, హుస్నాబాద్ ట్రస్మా నాయకులు నారాయణరెడ్డి, నరిసింహ్మారెడ్డి, రాజేందర్, చిట్టి గోపాల్ రెడ్డి, రిటైర్డ్ ఎంపిడిఓ అయిత కౌలాసం, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు జంగ విజయ, ఎఐవైఎఫ్ మండల కన్వీనర్ దొంతరవేని రజిత, సీపీఐ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రేషనలైజేషన్ జీవో 25 నిబంధనలను మార్చాలి

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చిట్యాల విజేందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

తరగతి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జీవో 25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు ఆదేశించడాన్ని ఖండిస్తున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చిట్యాల విజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, అదే విధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన నిర్ణయం అన్నారు. ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీల్లో పాఠశాల విద్యా శాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయడకపోవడం, ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుండే విధంగా, 40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాల కు ప్రధానోపాయుడిని నియమించి ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని కోరారు. నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ఉన్నత పాఠశాలలో ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక సెక్షన్‌గా పరిగణించి, ప్రభుత్వ ఉత్తర్వులు 25ను సవరించాలనీ కోరారు. డీఏస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వటాన్ని బట్టి నియామకాలు ఇప్పట్లో చేసే ఉద్దేశ్యం లేదా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ద్వారానైన బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు.

పేదలకు బ్లాంకెట్స్ పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పేదలకు బ్లాంకెట్స్ పంపిణీ చేసినట్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వాణి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ కేసీ గుప్తా పేదలకు సేవ చేయాలని ఒక ముఖ్య ఉద్దేశంతో వాసవి క్లబ్ ను స్థాపించారని, వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రస్తుతం రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, కొన్ని దేశాల్లో కూడా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వార దాదాపు రెండు వేలకు పైగా క్లబ్బులు ఏర్పడి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కవిత, ఉమారాణి, జయలక్ష్మి, అనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

జీవితాలు నాశనం చేసుకోవద్దు

- హుస్నాబాద్ సీఐ వాసాల సతీష్



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలు రానివ్వకూడదని, ప్రేమ, పెళ్లి అంటూ ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ సీఐ వాసాల సతీష్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు , సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్, నూతన చట్టాల పై హుస్నాబాద్ ఏసీపీ వి. సతీష్, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల చకచక్యంగా ఉన్నాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని వివరించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకో వాలని తెలిపారు.సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల వివరించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్ స్కూల్ హెడ్మాస్టర్ విజయ, షీటీమ్ బృందం సదయ్య , మహిళా కానిస్టేబుళ్ల స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్ల కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన నాయకులు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో రుణమాఫీ చాలా మందికి కాలేదంటూ హరీశ్‌రావుకు వివరించామని మాజీ ఉప సర్పంచ్ అన్మాస్ ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆయన తో పాటు మాజీ ఉప సర్పంచ్ మంగళారపు తిరుపతి, రైతు బంధు సమితి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇంగ నరేశ్, బీఆర్ఎస్ నాయకులు రంగు వెంకన్న, కారు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ గౌరవ జిల్లా జడ్జి న్యాయస్థానం సిద్దిపేట, సిద్దిపేట.

GWOP.NO.16 OF 2024

దిగువ తెలిపిన వారి మధ్యన

1. బురుగోజీ బాలబ్రహ్మం
2. శ్రీపతి అలియాస్ బురుగోజి స్వాతి

...పిటీషనర్లు

మరియు

సంబంధితులైన సామాన్య జనం

... పత్రిక ప్రకటన

పైన తెలిపిన పిటిషనర్ లు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి న్యాయస్థానం నందు వైష్ణవి అను మైనర్ బాలిక పేరున గల ఆస్తి అనగా నివాసయోగ్యమైన స్థలం, దస్తావేజు సంఖ్య 5154/ 2012, స.రి. గజ్వేల్, అమ్ముటకు అనుమతి కోసం దావా వేయనైనది. దీనిపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నచో తేదీ 25-09-2024, సమయం ఉదయం 10:30 ని., లకు గౌరవ జిల్లా జడ్జి న్యాయస్థానం సిద్దిపేట నందు హాజరు కాగలరు. లేనిచో న్యాయస్థానం వారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడును.

ఇట్లు

న్యాయస్థానం వారి ఉత్తర్వు మేరకు

యస్ . జనార్ధన్ రెడ్డి

న్యాయవాది, సిద్దిపేట.

సెల్ నంబర్ : 9440081156.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- సీపీ.డాక్టర్ బి.అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



ఈనెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్కు బౌన్స్ కేసు వంటి ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 24 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

తడి, పొడి చెత్త కోసం మున్సిపల్ వాహనం

నవతెలంగాణ-చేర్యాల



తడి,పొడి చెత్తను వేరు చేసి మురికి కాలువలలో వేయకుండా మున్సిపల్ వాహనాలలోనే వేయాలని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని ఆరు వార్డుల్లో తడి, పొడి చెత్త వేరు చేయుట, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ చెత్తను ఖాళీ ప్రదేశాలు, మురికి కాలువలలో వేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.నాగేందర్, వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, మేనేజర్ జె.ప్రభాకర్,వార్డు ఆఫీసర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కాళేశ్వరం పై కాంగ్రెస్‌కి కండ్లు తెరపించిన బీఆర్ఎస్

- కాంగ్రెస్‌ది కాళేశ్వరం పై దుష్ప్రచారం

నవతెలంగాణ-మర్కుక్



కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేస్తున్న దుష్ప్రచారం అంతా అబద్ధమేనని తేలిపోయిందని, ఇందుకు గోదావరి జలాలతో నిండిన మల్లన్నసాగర్ రిజర్వా యరే నిదర్శనమని మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ , బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ సర్పంచ్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్‌లు అన్నారు. సోమవారం వారు మర్కుక్ లో మాట్లాడుతూ భారీ వరదలనే కాదు, బురద రాజకీయాలను కూడా కాళేశ్వరం ప్రాజెక్టు తట్టుకొని నిలబడిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోయిందన్న మూర్ఖపు మాటలను కాంగ్రెస్ నేతలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. మల్లన్నసాగర్‌లో 21 టీఎంసీలు, కొండపోచమ్మసాగర్‌లో 10 టీఎంసీల నీళ్లు నిండుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని చెప్పారు. బీఆర్ఎస్‌ది పంటలు పండించే రాజకీయమైతే.. కాంగ్రెస్‌ది రాజకీయ మంటలు మండించే రాజకీయం అని ఎద్దేవా చేశారు. 'నాడు ప్రాజెక్టులు కట్టేటప్పుడు అడ్డంపడ్డారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద పండే ప్రతి పంట మీద కేసీఆర్ పేరుఉంటదని, ప్రతి రైతు గుండెలో కేసీఆర్ నిలబడి ఉంటడుందన్నారు.'

వాసవి సేవ అభినందనీయం

- రిజీయన్ చైర్మెన్ మాంకాల శ్రీనివాస్

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట వాసవి యూత్ క్లబ్ సేవలు అభినందనీయమని, వారి సేవలను గుర్తించి 25 పైగా అవార్డులను అందించినట్లు వాసవి క్లబ్ రిజీయన్ చైర్మెన్ మంకాల శ్రీనివాస్ తెలిపారు. స్థానిక వైశ్య భవన్‌లో శ్రీ పూర్ణ వైభవం అనే పేరిట జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించిన క్లబ్‌కు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు హరికిరణ్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులో రక్తదానము చేసినందుకు, సిమెంట్ బెంచీలు, వాటర్ ట్యాంకులు, పేద కుటుంబాలకు ఆర్థిక సాయం, దాదాపు రూ.2 లక్షలతో వాసవి మిత్రుల సాయంతో నిరుపేదలకు వివాహం చేయడం, కుట్టు మిషన్లు పంపిణీ, పుస్తమట్టల పంపిణీ కార్యక్రమాలకు అవార్డులు వచ్చాయని. స్టార్ క్లబ్ అవార్డులు, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డు రావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిద్ది రాజేష్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురైన విద్యార్థులు
- చదువుతోనే సర్వం సమకూరుతాయి
- గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జే. మల్లేశం


నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



గజ్వేల్ మండలం బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి 2009 -10 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగుపల్లి ప్రాంగణంలో ఘనంగా చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే మల్లేశం మాట్లాడుతూ స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతమంటూ చాలా రోజుల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగాఉందన్నారు. సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను గుర్తుంచుకొని 15 ఏళ్ల తర్వాత కలవడం ఎంతో సంతోషమన్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేసిన విద్యార్థులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ గౌరీ శంకర్ శర్మ, నరసింహులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి కోసం జనం బారులు

నవతెలంగాణ-మర్కుక్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో విద్యుత్ బిల్లు రాని వారు సోమవారం మర్కుక్ ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు దరఖాస్తులు చేసుకోవడానికి బారులు తీరారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారికి అన్ లైన్లో పొరపాట్లతో జరగడంతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో మర్కుక్ ఎంపీడీవో కార్యాలయం వద్ద బారులు తీరారు.

పచ్చని చెట్లు...ప్రగతికి మెట్లు

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి గుప్తా


నవతెలంగాణ-గజ్వేల్



ప్రతి ఒక్కరు మొక్కలను నాటి, వాటిని సంరక్షించుకోవాలని, పచ్చని చెట్లు...ప్రగతికి మెట్లని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళిగుప్తా అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని జాలిగామ బైపాస్ రోడ్‌లో సోమవారం మొక్కలను నాటిన నేతి చిన్న రాజమౌళిగుప్తా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఒక్కరూ తమ ఇల్లు, కార్యాలయను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెద్దారం వేయొద్దని, వేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. చెట్ల వల్ల మనకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, మానవాళికి చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, బబ్బురి రజిత గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఏ.ఈ శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, మెప్మా అధికారి సరిత, నాయకులు, ఆర్పీలు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిందితుడు అరెస్టు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



ఈనెల 10వ తేదీన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో పరారీలో ఉన్న సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన పర్కపల్లి ప్రణయ్‌ను సోమవారం మధ్యాహ్నం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న ప్రణయ్ కోసం గాలిస్తుండగా, మిట్టపల్లి గ్రామశివారులో గంజాయి త్రాగుతూ, సరఫరా చేసేందుకు వాటర్ ప్లాంట్ వద్ద ఉన్నాడన్న సమాచారం రావడంతో అక్కడకు వెళ్లి, అతన్ని తనిఖీ చేసి, అతని వద్ద 21.52 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇదే కేసులో మరొక నిందితుడు పరారీలో ఉన్నాడని, అతనిని కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

ఉత్తమ గురువులకు సత్కారం

- సన్మాన గ్రహీతలకు మరింత బాధ్యత పెరిగింది
- పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-వర్గల్



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను పీఆర్టీయూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డి మాట్లాడుతూ సత్కారం పొందడం ద్వారా సన్మాన గ్రహీతల్లో మరింత బాధ్యత పెరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులే విద్యను అభ్యసించే అవకాశం ఉండగా, ఉపాధ్యాయులు బాధ్యతతో వ్యవహరిస్తూ విద్యార్థులను చక్కటి పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. సత్కరించబడడం గొప్ప అనుభూతిని కల్పిస్తుండగా, రెట్టించిన ఉత్సాహంతో మరింత బాధ్యతగా విధులు నిర్వహించేందుకు ప్రోత్సహించినట్లు కూడా అవుతుందని వివరించారు. కాగా ఆయా పాఠశాలలకు చెందిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు సావిత్రి, సుధారాణి, మహిపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, రమాదేవి, స్వప్న ప్రియ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో పూర్వ ఎంఈఓ వెంకటేశ్వర గౌడ్ సంఘ బాధ్యులు ప్రశాంత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తెచ్చిందని, దీంతో కార్మికవర్గ హక్కులను విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని పిలుపునిచ్చారు.సోమవారం కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపులో బాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక లో సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లకార్డులతో నిరసన చేయడం జరిగింది.అనంతరం సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ మట్లాడుతూ.. బీజేపీ మోడీ ప్రభుత్వం 2019లో వేతనాల కోడ్‌ను, 2020లో ఐఆర్ కోడ్, ఓ ఏ హెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిందని విమర్శించారు. పార్లమెంట్ లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ కొత్త లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయని, కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికవర్గ హక్కులకు ఉరి తాళ్ళుగా మారినా.. ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు, పని గంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు నష్టం కల్గించే ఈ లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ఆర్థిక విధానాల వలన విదేశీ, స్వదేశీ, బహుళజాతి సంస్థలకు రూ.లక్షల కోట్ల లాభాలను ఆర్జిస్తునా ్నయని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బొగ్గు బ్లాక్ లను వేలం వేయడాన్ని నిలుప ుదల చేయాలని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని కార్మికుల ందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ పెన్షన్ దారులందరికీ కనీస పెన్షన్ రూ.9 వేలకు తగ్గకుండా చెల్లించాలని ప్రవర్తనంగా స్కీముల్లో పనిచేస్తున్న అంగన్వాడీ ఆశాలకు మధ్యాహ్నం భోజనం, ఐకేపీ, వైద్యరంగం, స్కీమ్ వర్కర్లందర్నీ కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కార్మికుల ందరికీ కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు లక్ష్మీనారాయణ, రాజు, నగేష్, మహేష్, శ్రీలత, లక్ష్మి, రేణుక, తదితరులున్నారు.

ఇరుకు గదుల్లో విద్యా బోధన..విద్యార్థుల ఇక్కట్లు

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి



ప్రయివేటు పాఠశాలల మోజులో పడి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేయడం బాధాకరమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం విశాలమైనటువంటి తరగతి గదులతో పాటు క్రీడా ప్రాంగణమున్నటువంటి పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేస్తే, విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం సౌకర్యాలు లేని ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడం సరైంది కాదన్నారు. కనీస వసతులు లేక విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరుకు గదుల్లో ప్రయివేటు పాఠశాలలో విద్యాబోధన ఉంటుందన్నారు. సరైనటువంటి విద్యార్హతలు లేని ఉపాధ్యాయులు ప్రయివేటు పాఠశాలలో పనిచేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, యువత మేల్కొని ప్రయివేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే విధంగా నూతన ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ప్రయివేటు పాఠశాలలో శారీరక, మానసిక ఇబ్బందులతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి మారకముందే ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే విధంగా చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి , వసతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రయివేటు పాఠశాలలపై కొరడా జులిపించాలని ఆదేశించారు. ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం పాఠశాలలోకి వెళ్లలేనటువంటి పరిస్థితి ప్రయివేటు పాఠశాలల వద్ద ఉందన్నారు. రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలీస్ రాజుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, లింగం, బాలరాజు, కుమార్, చల్లూరు, మల్లేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు పెంపు.. వంటనూనెల ధరలతో బెంబేలు

- బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్

నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్



రాష్ట్రం లో పెరిగిన వంట నూనెల ధరలపై ప్రధాన పండుగల ముందు ప్రజలు ఇబ్బందులు పడుతునా ్నరన్నారని, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ .శంకర్ సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జిల పుల్లూరు ఉమేష్, వేల్పుల రాజు, పరమేశ్వర్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినారు. గత 10రోజుల క్రితం వంటనూనెల దిగుమతిపై కేంద్ర ప్రభుత్వం 15శాతం నుంచి 32శాతం వరకు పన్నులు విదించడం జరిగిందన్నారు. కేంద్రప్రభుత్వం పన్నులు విదించడం వలన తక్షణమే ధరలు పెరగవని పాత స్టాకు ఆయిల్ నిల్వలు 30లక్షల టన్నులు దేశంలో ఉన్నాయని 2నెలల వరకు పాత స్టాకును పాత ధరకే అమ్మాలని కేంద్రం చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుతం సన్నవర్, సోయాబీన్, ఫాంఆయిల్, పల్లినూనె లను పాత దరలకంటే అధనంగా రూ.25లు ఎక్కువగా తీసుకుని అమ్మడం జరుగుతుందని అన్నారు. వ్యాపారస్తులను, వివిధ కంపనీల అయిల్ డీలర్లను ఎందుకు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని ప్రజలు అడిగితే దిగుమతి పన్నులు పెరిగాయని అందుకే మేము ధరలు పెంచి అమ్ముతున్నామని సమాదానం చెబుతున్నారు అని అన్నారు. ఒకవైపు బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం పాత నిల్వలు ఉన్నాయి పాత ధరలకే అమ్మాలని పత్రిక ముఖంగా ఆ పార్టీ ప్రతినిధులు మాట్లాడడం జరుగుతుంటే. రాష్ట్రం లో పెరిగిన వంట నూనెల ధరలపై ప్రధాన పండుగల ముందు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయిల్ కంపెనీల ఎజెన్సీలతో మాట్లాడి ధరలు తగ్గించవలసిన అవసం ˆమున్నదని బీయస్పీ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ బహుజన సమాజ్ పార్టీ తరపున ప్రజల పక్షాన కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అయిల్ కంపెనీల గోదాములలో రెవెన్యూ విజిలెన్స్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులతో తక్షణమే తనీఖీలు చెపట్టి పాత ధరలకు సంబంధించి వంట నూనెల నిల్వలు ఉంటే అట్టి ఎజెన్సీలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్.సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి కొల్లూరు ఉమేష్ .హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుల రాజు.గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్లు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరం
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య





నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించా లని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధనతో పాటు క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు. ఎస్‌జీఎఫ్ ద్వారా క్రీడలను పాఠశాలలో ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించవచ్చు అన్నారు. విద్యార్థులు మానసిక శక్తిని పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయని వెల్లడించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచనలు చేయాలని ఆదేశించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. క్రీడల ఏర్పాటుకు దాతగా సహకరించిన తోట కమలాకర్ ఎమ్మెల్యేప్రభాకర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు తోట కమలాకర్ రెడ్డి, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎంఈఓ ప్రభుదాస్ ఉపాధ్యాయులు ప్రవీణ్, మల్లేశం రామచంద్రం, వివిధ పార్టీల పోలీస్ రాజులు, తోట అంజిరెడ్డి, దేవరాజు మద్దెల రాజేశం ,బీఆర్ఎస్ నాయకులు సుకూరి లింగం, వల్లాల సత్యనారాయణ, నాయకులు పలువురు పాల్గొన్నారు.



మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-నంగునూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి క్రీడా పోటీలు సోమవారం నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖోఖో పోటీలతో ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు కూడా ఎంతో అవసరమ న్నారు. గెలుపు, ఓటములు సహజంగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో ఆటలాడాలన్నారు. మంగళవారం నర్మెట ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు, బుధవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఎం రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్లు, సీఆర్పీలు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

ఆటలతో విద్యార్థులు ఫిజికల్, మెంటల్‌గా బలపడతారని పిడి జంగపల్లి వెంకట నరసయ్య అన్నారు. గత మూడు రోజులుగా గౌరవెల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలు నిర్వహించినటువంటి ఆటల పోటీల్లో కట్కూరు జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల చిన్న విద్యార్థి విద్యార్థులు కబడ్డీ సీనియర్ జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొందారని, వాలీబాల్ లో బాలికలు ద్వితీయ బహుమతి పొందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ రేణుక శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విపక్ష ఎమ్మెల్యేలపై దాడులా...?

- రేవంత్ రెడ్డి పాలన గుడ్డెద్దు చేనులో పడ్డట్లు
- రాయలసీమ ఫ్యాక్షను తలదన్నేలా రేవంత్ రెడ్డి పాలన
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఇందిరమ్మ పాలనను తెస్తామని అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో, రాయలసీమ ఫ్యాక్షన్ ను తలదన్నేలా రాక్షస పాలన కొనసాగిస్తుందని, విపక్ష ఎమ్మెల్యేల దాడులు చేస్తే ఇందిరమ్మ పాలన అంటారా అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేసి వారి ఇండ్లపై దాడులకు తెగబడుతూ అక్రమ అరెస్టుల పర్వాన్ని చూస్తుంటే రాష్ట్రంలో రేవంత్ పాలన గుడ్డెద్దు చేనులో పడ్డట్లు మారిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య పరిస్థితులపై ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీసేందుకు గాంధీ ఆసుపత్రికి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను నిర్బంధంగా అరెస్టు చేసి తీసుకెళ్లిన తీరు అమానుషమన్నారు. మెదక్ జిల్లా నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వగ్రామంలో ఆమె ఇంటిపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు, గూండా రాజ్యం నడుస్తుందన్నారు. ప్రజల యొక్క హక్కులు పూర్తిగా కాలరాయబడ్డాయని మండిపడ్డారు. మొన్న సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం మీద దాడి, హైదరాబాదులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి, నేడు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం చూస్తుంటే రాష్ట్రంలో గూండా రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుం దని దుయ్యబట్టారు. తెలంగాణను మరో బీహార్ మాదిరిగా మార్చేశారన్నారు. రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల మీద దాడి చేసే విధంగా ప్రోత్సహించినట్లు ఉన్నాయన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది, ఏనాడైనా విపక్ష ఎమ్మెల్యేల ఇంటిపైన దాడి జరిగిందా అని ప్రశ్నించారు. దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను గుర్తించి తక్షణమే వారిని అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఇంటింటికి స్వచ్ఛమైన నీరు

- గ్రామ వాటర్ మ్యానులకు శిక్షణ తరగతులు
- అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి
- రికార్డులో నమోదు చేయాలి
- జిల్లా పరిషత్ సీఈవో రమేష్, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరిధర్





నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని అందించాలని జిల్లా పరిషత్ సీఈవో రమేష్ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిద్దిపేట రూరల్ నారాయణరావుపేట అర్బన్ మండల పరిధిలోని గ్రామాల గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సీఈఓ రమేష్ ,మిషన్ భగీరథ ఈఈ గిరిధర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ రాష్ట్రంలోని అన్ని గ్రామీణ గృహాలకు స్థిరమైన ఉపరితల నీటి వనరుల నుంచి రోజుకు అన్ని గ్రామీణ గృహాలకు తగినంత త్రాగునీటిని సరఫరా అందజేస్తుంది. రాష్ట్రం గుండా ప్రవహించే కృష్ణా, గోదావరి రెండు ప్రధాన నదుల నుంచి ప్రధానంగా నీటి సరఫరా వనరులు ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి సక్రమంగా, సురక్షితమైన నిరంతరాయంగా తాగునీటి సరఫరాను అందించడానికి కేంద్ర ప్రభుత్వం నల్ జల్ మిత్ర కార్యక్రమం ప్రారంభించారు. పైప్‌లైన్ రిపేర్, మోటర్ రిపేర్, ప్యానెల్ బోర్డ్ రిపేర్ వాటర్ క్వాలిటీ తనిఖీ మొదలైన సంబంధిత అంశాల్లో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు అంశాలపై నైపుణ్యం ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ తరగతులు ఏర్పాటు చేసిందని అన్నారు. చేతి పంపు బోరు బావి మరమ్మతులు, ప్యానెల్ బోర్డుతో సహా సింగిల్ ఫేజ్ త్రి ఫేజ్ మోటార్ మరమ్మతులు,పైప్‌లైన్ లీకేజీ అరెస్టులు మరమ్మతులు భర్తీలు, హెచ్ హెచ్ సి ట్యాప్ మరమ్మతులు,నీటి నాణ్యత నిఘా పై అవగాహన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఈ సుమలత, ఎంపీడీవో మురళీధర్ శర్మ మిషన్ భగీరథ ఏ ఈలు ఆసిఫ్ అజీజ్, సాయికిరణ్, టీఓటీ శ్రీనివాస చారి, వాటర్ మ్యాన్ తదితరుల పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

గ్రామాల్లో ఇంటింటికి తాగునీటిని అందించే మిషన్ భగీరథ ద్వారా క్రమం తప్పకుండా శుద్ధి నీటిని అందివ్వాలని ఆర్డబ్ల్యూఎస్ఎస్ఈ శ్రీనివాస చారి పేర్కొన్నాడు. మండల కేంద్రమైన కొండపాకలోని ఐకేసీలో గ్రామ పంచాయతీ మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సహాయకులకు పలు అంశాలను వివరించారు. అంతరాయం లేకుండా నీటిని అందివ్వాలని ఎక్కడైనా పైపులు లీకేజ్ అవుతే వెంటనే గుర్తించి బాగు చేయాలని తెలిపారు. నాలుగు రోజుల పాటు శిక్షణ శిబిరం జరగనుంది. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భూపతి మాట్లాడారు. గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు

మహిళ రక్షణ చట్టాలపై అవగాహన

- సైబర్ నేరాల బారిన పడవద్దు
- అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు
- మహిళల భద్రతే మా కర్తవ్యం
- దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్
- అక్బర్ పేట భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్



నవతెలంగాణ- రాయపోల్

మహిళల భద్రతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మహిళల భద్రతే మా కర్తవ్యంగా పనిచేస్తామని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళ రక్షణ, సైబర్ నేరాలు, నూతన చట్టాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై గజ్వేల్ షీ టీం, దౌల్తాబాద్ ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకం, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు. డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. నూతన చట్టాలతో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు ఎవరితోటైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు. లేనిపక్షంలో డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శేషయ్య, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళ కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మహిళ రక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఆపద సమయం లో మహిళలు డయల్ 100 చేయాలన్నారు. సోషల్ మీడియాకు దూరం ఉండి, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అక్బర్ పేట భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్ సూచించారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామేశ్వర ంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహి స్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన చేశారు. ఈ సందర్భంగా వారు అపరిచిత వ్యక్తుల వచ్చే ఫోన్ కాల్స్, మాయ మాటలు నమ్మవద్ద న్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కాకుండా ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని, విద్యార్థులంతా చదువుకోసం కష్టపడే తాత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన లేక అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమా రి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని లకుడారం గ్రామానికి చెందిన అనంతం మల్లేశం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కందూర్ ఐలయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4 వేల ఆర్థిక సాయం అందజేశారు . ఆయన వెంట దుర్గయ్య, బిక్షపతి, కర్ణాకర్, కనకరాజు, తదితరులు ఉన్నారు